01ATP29_01ATP29.qxd 29-03-2023 PM 11:40 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి వార్త

తెలుగు జాతీయ దినపత్రిక

గురువారం 30 మార్చి 2023 పేజీలు : 04

నేడు రాప్తాడు నియోజకవర్గంలోకి ప్రవేశించనున్న యువగళం పాదయాత్ర

- తొలిరోజు మూడు కిలోమీటర్లు సాగనున్న లోకేష్ పాదయాత్ర - ఏర్పాట్ల పర్యవేక్షణలో మాజీ మంత్రి పరిటాల సునీత

మాట్లాడుతున్న మాజీ మంత్రి పరిటాల సునీత

అనంతపురం, మార్చి 29 ప్రభాతవార్త బ్యూరో

టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర నేడు(గురువారం) రాప్తాడు నియోజకవర్గంలోకి ప్రవేశించనుంది. పెనుకొండ నియోజకవర్గంలోని గుట్టూరు ప్రాంతం నుంచి చెన్నేకొత్తపల్లి మండలంలోకి లోకేస్ రానున్నారు. ఇవాళ మధ్యాహ్నం నియోజకవర్గంలోకి ప్రవేశించిన తరువాత 3 కిలోమీటర్లమేర పాదయాత్ర సాగనుంది. కోన క్రాస్ సమీపంలో రాత్రి బస చేసే ప్రాంతానికి చేరుకుంటారు. 31వ తేదిన ఉదయం 8 గంటలకు తిరిగి పాదయాత్ర ప్రారంభం కానుంది. 9 గంటలకు చెన్నేకొత్తపల్లి ఎంపిడిఓ కార్యాలయ సమీపంలో ఉన్న సెంటర్‌కి చేరుకుని అక్కడ దేవరకొండ రిజర్వాయర్‌కి భూములు ఇస్తున్న రైతులతో సమావేశం కానున్నారు. ఆ తర్వాత బిసి కాలనీ సమీపంలో బిసి నాయకులతో సమావేశమవుతారు. 10:20 గంటలకు పోలీసు కేసులు ఎదుర్కొంటున్న వారితో లోకేష్ సమావేశం కానున్నారు. జాకీ పరిశ్రమ తరలించకూడదంటూ నిరసనలు తెలియజేసిన వారిపై పోలీసులు కేసులు నమోదు చేశారు. వారితో లోకేష్ సమావేశం కానున్నారు. 11 గంటలకు ఎన్ఎస్ గేట్‌కి చేరుకుని, 11:45 గంటలకు ఆటో డ్రైవర్లు, మెకానిక్‌లతో సమావేశం కానున్నారు. 12:45 గటలకు నాగసముద్రం క్రాస్ సమీపంలో పేరూరు ప్రాజెక్టు కాలువ పనులకు భూములు ఇచ్చిన నిర్వాసితులతో లోకేష్ సమావేశం ఉంటుంది. 1:30 గంటల నుంచి భోజన విరామం అనంతరం తిరిగి పాదయాత్ర ప్రారంభించి 4:35 గంటలకు ఉప్పరవండ్ల కొట్టాల క్రాస్ సమీపంలోని సత్యసాయి తాగునీటి సరఫరా కార్మికులతో సమావేశం కానున్నారు. 5 గంటలకు చందమూరు క్రాస్ సమీపంలో ఏర్పాటు చేసిన బహిరంగ సమావేశంలో లోకేష్ పాల్గొంటారు. సాయంత్రం 6:20 గంటలకి ప్యాదిండి సమీపంలోని రాత్రి బసచేసే ప్రాంతానికి చేరుకుంటారు. తిరిగి ఏప్రిల్ 1వ తేదిన అక్కడి నుంచి పాదయాత్ర ప్రారంభించి ప్యాదిండి గ్రామం, నామాల క్రాస్ మీదుగా ధర్మవరం నియోజకవర్గ పరిధిలోకి పాదయాత్ర ప్రవేశించనుంది. తొలిరోజు లోకేష్‌కు భారీ స్వాగతం పలికేందుకు టీడీపీ శ్రేణులు భారీ ఏర్పాట్లు చేశారు. ఈఏర్పాట్లను మాజీ మంత్రి పరిటాల సునీత స్వయంగా పర్యవేక్షించారు. స్థానిక నాయకులతో కలిసి లోకేస్ పాదయాత్రపై సమీక్షించారు.

వ్యాపారస్తులకు తెలుగుదేశం అండ..

- ఆత్మీయ సమావేశంలో నారా లోకేష్
- పన్నుల భారంతో వ్యాపారం చేసుకోలేని దుస్థితి
- చిన్న పరిశ్రమలకు ప్రభుత్వ సహకారం లేదు
- వ్యాపారస్తులు లోకేష్‌తో గగ్గోలు

పెనుకొండ, మార్చి 29 ప్రభాతవార్త

తెలుగుదేం పార్టీ వ్యాపారస్తులకు ఎప్పుడు అండగా ఉంటుందని అధికారంలోకి వస్తే మీకు అన్ని విధాలుగా ఆదుకుంటామని నారా లోకేష్ పేర్కొన్నారు. యువగళం పాదయాత్రలో భాగంగా బుధవారం పెనుకొండ ఎన్‌గ్రాండ్ కన్వెన్షన్‌లో వ్యాపారస్తులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యాపారస్తులు ఎదుర్కొంటున్న సమస్యలను నారా లోకేష్‌తో చర్చించారు. జగన్ పాలనలో అనేక ఇబ్బందులు వడుతున్నామన్నారు.

వ్యాపారస్తులతో మాట్లాడుతున్న నారా లోకేష్

ఆత్మీయ సమావేశానికి హాజరైన వ్యాపారస్తులు

పన్నుల భారంతో వ్యాపారాలు చేసుకోలేని పరిస్థితి ఉందన్నారు. చెత్తపన్ను, బోర్డు పన్ను, పెరిగిన కరెంట్ చార్జీలు, బాత్ రూంపైనున్న ఇలా అనేక భారాలతో వ్యాపారాలు నిర్వహించలేని దుస్థితి నెలకొందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. వైసీపీ నాయకులకు జే ట్యాక్సులు కట్టలేక వ్యాపారాలు మూసుకున్నామని వారు వాపోయారు. వైసీపీ ప్రభుత్వం ప్రాపర్టీ ట్యాక్స్ వివరీతంగా పెంచడంతో అద్దెలు పెరిగి వ్యాపారాల్లో ఏమి మిగలడం లేదని విమర్శించారు. జగన్‌పాలనలో రాష్ట్ర సరిహద్దుల్లో ఉన్న పెట్రోల్ బంకుల యజమానులు తీవ్రంగా నష్టపోయామని గతంలో నెలకి 5 లక్షల లీటర్ల డీజిల్ అమ్మేవాళ్లమని ఇప్పుడు పక్క రాష్ట్రాల కంటే ఏపీలో డీజిల్ 12 రూపాయలు, పెట్రోల్ 10 రూపాయలు ఎక్కువ ఉందన్నారు. దీంతో మా పెట్రోల్ బంకులు మూసుకుని రోడ్డున పడ్డామని లోకేష్‌తో తమ గోడును వెళ్లగక్కారు. లోకేష్ మాట్లాడుతూ.. జగన్ ఏపి బ్రాండ్ ఇమేజ్‌ని డ్యామేజ్ చేశారన్నారు. గతంలో మిగతా 4లో...

ఏపిలో ఓటర్లు నిగూఢంగా ఉన్నారు

- వచ్చే ఎన్నికల్లో ఏ పార్టీ వస్తుందన్నది ఇప్పుడు చెప్పలేం - అప్పర్‌భద్రపై రాజకీయాలకు అతీతంగా పోరాడుతా.. - మాజీ ఎంపి జేసి దివాకర్‌రెడ్డి

మాజీ ఎంపి జేసి దివాకర్‌రెడ్డి , మాజీ సర్పంచు వికె.ప్రదీప్‌రెడ్డిని పరామర్శిస్తున్న మాజీ ఎంపి దివాకర్‌రెడ్డి

అనంతపురం, మార్చి 29 ప్రభాతవార్త బ్యూరో

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఓటర్లు నిగుడంగా ఉన్నారు. వచ్చే ఎన్నికల నాటికి బిజెపి పుంజుకుంటుందా.. వైసీపీ పుంజుకుంటుందా.. టీడీపీ పుంజుకుంటుందా అన్నది.. ఇపుపడే చెప్పలేం.. పోలింగ్ రోజే ఓటర్లు డిసైడ్ అయి తమ తీర్పును చాటుతున్నారని టీడీపీ సీనియర్ నేత మాజీ ఎంపి జేసి దివాకర్‌రెడ్డి అభిప్రాయ పడ్డారు. బుధవారం ఓ ఛానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో మాజీ ఎంపి జేసి దివార్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రస్తుత పరిస్థితుల్లో అసెంబ్లీకి పోటీ చేయడం వృథా ప్రయాస అన్నారు. అన్ని పరిస్థితులు చక్క బడితే అసెంబ్లీకి పోటీ చేస్తే గౌరవంగా ఉంటుందన్నారు. ఇంతకు ముందులా ప్రజలు ఒకే పార్టీకి మద్దతు ఇవ్వడం లేదని పోలింగ్ రోజు మాత్రమే తమ నిర్ణయాన్ని ఓటు రూపంలో తెలియజేస్తున్నారని జేసి దివాకర్‌రెడ్డి అభిప్రాయపడ్డారు. పూర్వం పల్లెల్లో అమ్మ, అక్క, చెల్లి అని ఒకరినొకరు పిలుచుకునే వారని గుర్తు చేశారు. ప్రస్తుతం అసెంబ్లీలో పిలుచుకుటున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. అదే సమయం లో సీపీఐ నేత యాడికి మండలం వేమలపాడుకు చెందిన మాజీ సర్పంచు వికె.వెంకట రామిరెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. ఈ విషయం తెలుసుకున్న మాజీఎంపిజేసి దివాకర్ రెడ్డి వేములపాడు గ్రామానికి వెళ్లి వికె.కుటుంబ సభ్యులను పరామర్శించారు. వికె.వెంకటరామిరెడ్డి కుమారుడైన మాజీ సర్పంచు వికె.ప్రదీప్‌కుమార్‌ను, కుటుంబ సభ్యులను పరామర్శించి వారితో ఉన్న అనుబంధాన్ని జేసి గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా విలేకర్లతో జేసి దివాకర్‌రెడ్డి మాట్లాడుతూ.. మిగతా 4లో...

13 పంచాయితీల్లో సోషియల్ ఆడిట్‌ను తొక్కేశారు

- ఎంపిపి రేణుకా కామరాజు, సర్పంచు ముద్దరాజు
- దుబాయ్‌లో.. బెంగుళూరులో ఉన్న వారి పేరిట మస్టర్లు
- వేలాది మొక్కలు మాయం.. అయినా వాచ్ అండ్ వార్డులకు జీతాలు..
మొక్కలకు బిల్లులు
- వర్క్ ఎక్కడో ఐడి ఎక్కడో..
- సోషియల్ ఆడిట్ అవినీతిని వెలికి తీయడానికా.. ప్రోత్సహించడానికా.. ?
- మస్టర్లలో కూలీలు ఫుల్.. పనులు నిల్..
- పనుల గుర్తింపుకు లొకేషన్‌ను వైన్‌షాపుల వద్ద తీస్తారా..
- ఇది సామాజిక తనిఖీ వ్యవహార తీరు

అగళి, మార్చి 29 ప్రభాతవార్త

అగళి మండలంలోని 13 పంచాయితీల్లో జరిగిన ఉపాధిహామీ పథకం పనులపై బుధవారం పంచాయితీల్లో సోషియల్ ఆడిట్ పూర్తి అయిన తర్వాత ఓపన్ ఫోరంను ఎంపిడిఓ నరేంద్రకుమార్ అధ్యక్షతన బుధవారం నిర్వహించారు. 7.31 కోట్ల పనులు నిర్వహించగా అందులో 9,185 రూపాయల రికవరీని ఆడిట్ బృందం చూపించింది. ఎక్కడో దుబాయ్‌లో, బెంగుళూరులో ఉన్న వారి పేరిట మస్టర్లు వేసి బిల్లులు డ్రా చేసుకుంటున్నారని, ఓపెన్ ఫోరంలో ఎంపిపి రేణుకా కామరాజు,చంద్రశేఖర్, ముద్దరాజు వచ్చిన అధికారులను ప్రశ్నించారు. 2016 నుంచి 22 వరకు పాత పనులనే మళ్ళీ మ ళ్లీ చేస్తున్నారని ఇప్పటికి 16 ఓపన్ ఫోరంలు జరిగినా ఒక్క ఉద్యోగి పైన కూడా చర్యలు తీసుకోలేదని ఉపాధిహామీలో లక్షల్లో అవినీతి జరిగినా వాటిని పట్టించుకోకుండా వచ్చిన ఉపాధి సిబ్బందిని తనిఖీ బృందాన్ని మెయింటేన్ చేస్తున్నారని, ఎంపిపి రేణుకా కామరాజు, సర్పంచు ముద్దరాజులు అన్నారు. హళ్లికెర పంచాయితీలో 10 లక్షల పనులు కానరావడం లేదన్నారు. మండలంలో జరిగిన పనులకు నేమ్ బోర్డులే పెట్టలేదని నేమ్ బోర్డులు పెడితే మళ్లీ అక్కడ పని చేయడానికి కుదరదు అని ప్రశ్నించారు. వేలాదిగా మొక్కలు మండలంలో మాయమైనా వాచ్ అండ్ వార్డులకు మాత్రం బిల్లులు చెల్లిస్తున్నారని, మొక్కలకు గుంతలు తవ్వడానికి బిల్లులు ఇచ్చారని తెలిపారు. వర్క్ ఎక్కడో ఐదిలు ఎక్కడో అని ఓపెన్ ఫోరంలో ప్రశ్నించారు. గ్రామాల్లో ముందుగా ఆడిట్ జరుగుతుంది కానీ ఎంపిపిని కానీ, స్థానిక సర్పంచులను, ఎంపిటిసిలకు తెలియకుండానే ఆడిట్ పూర్తి చేస్తున్నారని 13 పంచాయితీల్లో జరిగిన ఆడిట్‌ను అక్కడే నొక్కేశారని విమర్శించారు. ప్రతి ఆడిట్‌లోనూ ఇదే తంతు అన్నారు. కూలీ కార్డులు ఉన్న ఎక్కువ మంది కూలీకి రావడం లేదని, అయినా బిల్లులు డ్రా చేసుకుంటున్నారని విమర్శించారు. మస్టర్లలో పేర్లు ఉంటాయి కానీ పనుల్లో కూలీలు కానరావడం లేదని, 500 మందికూలీలు పని చేస్తే 1000 మందికి, 1500 మందికి మస్టర్లు వేస్తున్నారని ఎంపిపి విమర్శించారు. చేసిన పనులు 24 నెలల వరకు ఉండాలని ఇక్కడ చూస్తే నెలల్లోనే మాయం అవుతున్నాయని విమర్శించారు. పాత పనులనే గోకి బిల్లులు చేస్తున్నారని విమర్శించారు. మండలంలో లక్షలాది రూపాయలు గోల్‌మాల్ జరిగినా వాటిని బయట పెట్టకుండా తొక్కేస్తున్నారని 16 ఓపెన్ ఫక్షరంలు జరిగినా ఇప్పటి వరకు ఏ ఉద్యోగిపైనా అవకతవకలు చేసిన వారిపైన చర్యలు తీసుకోలేదన్నారు. 9వేలు రికవరీ చూపిస్తున్నారంటే ఇక్కడ పని చేస్తున్న వారి తీరు, పరిశీలించిన వారి తీరు అర్థం అవుతోందన్నారు. ఇప్పటికైనా ఈ సమాజిక తనిఖీలోనైనా ఒరిజినల్‌గా చేసిన పనులకు, కూలీలకు డబ్బులు ఇచ్చి బోగస్ పనులకు, బోగస్ మస్టర్లు వేసిన వారిపై చర్యలు తీసుకోవాలని ఎంపిపి రేణుకా కామరాజు, పిడి రామాంజినేయ దృష్టికి తీసుకెళ్లారు. కోడిపల్లి ఫీల్డ్ అసిస్టెంట్ నాలుగు నెలలుగా విధులకు పోకున్నా జీతాలుఎలా ఇచ్చారని ప్రశ్నించారు. 15 రోజుల్లో వీటిపై చర్యలు తీసుకుంటామని పిడి రామాంజినేయులు తెలిపారు. పార దర్శకంగా పనులు జరిగి అడిగిన వెంటనే కూలీలకు పనులు కల్పించాలని పిడి తెలిపారు. చేయని పనులకు బిల్లులు చేస్తే.. పాత పనులకు బిల్లులు చేస్తే శాఖ పరమైన చర్యలు తప్పవన్నారు. ఈ సామాజిక తనిఖీలో, ఓపెన్ ఫోరంలో డివిఓ రమణారెడ్డి, ఏపిడి జయసింహా, లక్ష్మినారాయణ, విజిలెన్స్ నాగేశ్వర్, ఎంపిడిఓ నరేంద్ర, ఎస్ఆర్‌పి మల్లికార్జున, ఏపిఓ శివన్న, ఈసి శ్రీధర్, ఎంపిపి రేణుకా కామరాజు, సర్పంచు ముద్దరాజు, టిఎలు, సిఆర్‌పిలు హాజరయ్యారు.

సింగిల్‌విండో అధ్యక్షుని హత్య కేసులో ఇరువురికి జీవితఖైదు

గుత్తి, మార్చి 29 ప్రభాతవార్త

తాడిపత్రి నియోజకవర్గం పెద్దవడుగూరు మండలం కిష్టిపాడు గ్రామ సింగిల్‌విండో సొసైటీ అధ్యక్షులు భాస్కర్‌రెడ్డి హత్య కేసులో ఇరువురు నిందితులకు జీవితఖైదు మరో ఇద్దరికి జైలు శిక్ష విధిస్తూ బుధవారం 6వ అదనపు జిల్లా జడ్జి కబర్ది తీర్పు వెల్లడించారు. వివరాలు ఇలా వున్నాయి. 2015 మార్చి 31న ఫ్యాక్షన్ కారణంతో అప్పేచెర్లకు చెందిన వెంకటేష్, గురుప్రసాద్ నాయుడు, సుధాకర్‌నాయుడుతో పాటు మరో 13 మంది నిందితులు భాస్కర్‌రెడ్డి సొసైటీ కార్యాలయంలో వుండగా దారుణంగా హతమార్చారు. అప్పట్లో ఈహత్య జిల్లాతోపాటు రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ఈ సంఘటనపై పామిడి రూరల్ సిఐ లక్ష్మన్న ఆధ్వర్యంలో కేసు నమోదు చేసి విస్తృతంగా దర్యాప్తు చేపట్టారు. విచారణ అనంతరం ఈ హత్య కేసులో ప్రధాన నిందితుడు వెంకటేష్ పరారీలో వుండగా గురుప్రసాద్‌నాయుడు, శ్రీనివాసనాయుడుకు జీవితఖైదు విధిస్తూ అనదపు జిల్లా జడ్జి తీర్పు వెల్లడించారు. ఇదే కేసులో సుధాకర్‌నాయుడు, చలపతినాయుడులకు 6 మాసాల చొప్పున జైలుశిక్ష, వెయ్యి రూపాయల చొప్పున జరిమానా విధించారు. జి.రమణ, రమణ అనే నిందితులకు వెయ్యి రూపాయల చొప్పున జరిమానా విధిస్తూ జడ్జి తీర్పులో పేర్కొన్నారు. మిగిలిన నిందితులపై కేసు రుజువు కాకపోవడంతో నిర్దోషులుగా విడుదల చేశారు. ప్రాసిక్యూషన్ తరుపున పిపి సుధీర్‌రెడ్డి కేసు వాదించారు. కాగా కేసు దర్యాప్తులో పురోగతి ప్రదర్శించిన పోలీసు అధికారులను, న్యాయవాదులను జిల్లా ఎస్పి డాక్టర్ పక్కీరప్ప అభినందించారు. శిక్ష పడిన నిందితులను జిల్లా కేంద్రంలోని కారాగారానికి తరలించారు. కాగా కేసు పూర్తి కావడంతో ఫ్యాక్షన్ ప్రభావిత గ్రామమైన అప్పేచెర్ల గ్రామంలో పోలీసు పికెట్ ఏర్పాటు చేశారు.

జగనన్న వెంటే అందరం ఉందాం.. - ఎమ్మెల్యే

సమావేశంలో ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి, జిల్లా పరిషత్ చైర్మన్ బోయ గిరిజమ్మ, వైసీపీ జిల్లా అధ్యక్షులు పైలా నరసింహయ్య

శింగనమల, మార్చి 29 ప్రభాతవార్త

పేదవాళ్లు గొప్పవాళ్లు అవుతుంటే చాలా మందికి నచ్చడంలేదని ఎమ్మెల్యేజొన్నలగడ్డ పద్మావతి అన్నారు. పేద వాళ్ల అకౌంట్లలో డబ్బులు పడుతుంటే రాజకీయ నాయకుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయని ఎమ్మెల్యేజొన్నలగడ్డ పద్మావతి పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రంలోని రామస్వామి దేవాలయం వద్ద వైఎస్ఆర్ ఆసరా వారోత్సవాలు నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి మాట్లాడుతూ.. మహిళల ఖాతాల్లో నగదు వేస్తున్న ముఖ్యమంత్రి జగనన్నను అందరూ మెచ్చుకుంటుంటే ప్రతిపక్ష నేతలు మాత్రం శాపనార్థాలు పెడుతున్నారన్నారు. తరాలు గడుస్తున్నా భారతదేశానికి స్వతంత్యం వచ్చి 76 ఏళ్ల దాటినా పేద వాడు ఎప్పుడూ పేదవాడిగా ఉండి పోతున్నాడని, ఎందుకంటే వాళ్లు బడా నేతలకింద పని చేయాలి. వాళ్లు ఎదిగితే వారికింద పని చేసే వారు ఎవరు ఉంటారని ఇన్నాళ్లూ ప్రతిపక్షాలు అణగ దొక్కేశాయని అన్నారు. కాని పేద వాడికి చేయూతనిచ్చే నవరత్న పథకాలను సృష్టించి వారి జీవన చిత్రాన్ని మార్చిన ఘనత ఒక్క జగనన్నకే దక్కుతుందన్నారు. విజ్ఞులైన ప్రజలందరూ గమనించండి ఒకప్పుడు ఘనత వహించిన తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి రావాలంటే 10 రూపాయలు రావాలంటే ఎలాఉండేది, ఎన్ని చోట్లు తిరిగేవారు, ఎక్కడెక్కడ తిప్పారు. ఇప్పుడు ఆ పరిస్థితిఉందా.. రేపు ఓటేసే టప్పుడు ఒక్కసారి ఆలోచించండి అని ప్రజలకు తెలిపారు. మండల వ్యాప్తంగా 630 గ్రూపులకు 6387 మంది సభ్యులకు కలిపి జగనన్న ఇచ్చింది అక్షరాలా 5,38,18,000 అని ఆమె వివరించారు. ఇంత కరెక్టుగా ఇస్తున్నా చెప్పింది చేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. రానున్న ఎన్నికల్లో మరోసారి జగనన్నను ముఖ్యమంత్రిని చేసుకుందామని అన్నారు.

ప్రతి మహిళ వ్యాపార వేత్తగా ఎదగాలి : జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ : రాష్ట్రంలో ప్రతి మహిళ వ్యాపార వేత్తగా ఎదగాలని మిగతా 4లో...

కదలరు.. కదపలేరు..!

- మెప్మాలో ఫెవికాల్ వీరులు - టిఎంసి సిఓ అవినీతికి అడ్డు అదుపు లేదు
- జోరుగా వసూళ్ల పర్వం - ప్రశ్నిస్తే.. వారి గత అదేగతే.. !
- ఇద్దరిపై తీర్మాణం చేసి చైర్‌పర్సన్‌కు రాత పూర్వక పిర్యాదు

చైర్‌పర్సన్ పరికి సజ్జమున్నీసా సాధిక్ వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

కదిరి, మార్చి 29 ప్రభాతవార్త

ఎవరు ప్రశ్నిస్తారు.. చేసిన తప్పులకు సహకరిస్తారు.. అలాంటి వారిని ముందే పసిగట్టి గుట్టు చప్పుడు కాకుండా సకల మ ర్యాదలు చేస్తూ అడిగినంత ఇచ్చేయడంలో ఆ అధికారి దిట్ట. ఇంకేముందిలే .. తనను ఎవరు ప్రశ్నిస్తారులే.. తన అవినీతికి ఎవరు అడ్డు వస్తారులే.. అని భావించాడేమో ఆ అధికారి. కొన్నేళ్లుగా మున్సిపాలిటీలో మెప్మా విభాగంలో టిఎంసిగా సిఓగా విధులు నిర్వహిస్తూ అందిన కాడికి దోచుకుంటున్నారన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నారు. ఆ అధికారి బహిరంగంగానే ఈ స్థానం నుంచి నన్నెవరు కదప లేరని చెబుతున్నట్లు విశ్వసనీయ సమాచారం. కదిరి మెప్మాలో అవినీతి రాజ్యమేలుతోంది. పెద్ద ఎత్తున అవినీతి అక్రమాలకు పాల్పడుతూ పబ్బం గడుపుతున్నారు. పొదుపు మహిళలను నిలువు దోపిడి చేస్తున్నారు. ప్రత్యక్షంగా కొందరి కింది స్థాయి సిబ్బంది వసూలు చేసి ఆ శాఖ అధికారికి అందజేస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. మున్సిపాలిటీ పరిధిలో ఏళ్లుగా ఇక్కడే విధులు నిర్వహిస్తూ అందిన కాడికి దోచుకుంటూ మహిళలను జలగల్లా పీక్కుతిం టున్న, పైసలు ఇస్తేనే పనులు ఏస్తూ.. అర్హులైన డ్వాక్రా మహి ళలకు బ్యాంకుల నుంచి రుణాలు మంజూరు చేస్తారు. అయితే దేవుడు వరం ఇచ్చి నా.. పూజారి కరుణించలేదన్న చందంగా రుణా లు మంజూరు సమయంలో ఆ అధికారి ఆర్పిలను మధ్య వర్తులుగా పంపుతూ చేతివాటం ప్రదర్శిస్తు న్నారన్న ఆరోపణలు లేకపోలేదు. సమావేశంలో మాత్రం డబ్బులు ఎవరికీ ఇవ్వాల్సిన అవసరం లేదని ఎవరైనా డబ్బుఅడిగితే తమదృష్టికి తీసుకు రావాలని అందరిముందుబాగానే చెబుతున్నప్పటికీ అసలు రహస్యం వెనక ఉండి ఆర్‌పిలను డబ్బులు వసూలు చేయాలని ఆ అధికారి హెచ్చరికలు జారీ చేస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.

జోరుగా వసూళ్ల పర్వం..? : ప్రభుత్వ పరంగా అమలయ్యే పథకాల ఫలాలను లబ్ధిదారులకు అందేలా చూడాల్సినబాధ్యత ఆశాఖ అధికారులపై ఉంది. బ్యాంకుల నుంచి రుణంమం జూరులో సహాయ పడాలి. అలాగే గ్రూపుల సభ్యులు తీసుకున్న స్త్రీనిధి, తదితరరుణాలకు సంబంధించి తిరిగి చెప్పిలంపులు సకాలంలో చేయించాలి. అయితే ఆ అధికారులు మాత్రం ఇష్టా రాజ్యంగా వ్యవహరిస్తూ వసూళ్ల పర్వం కొనసాగిస్తున్నారన్న ఆరోపణలు గుప్పు మంటున్నాయి. ప్రతి పథకానికి ఒకరేటునిర్ణయించి కమీషన్‌రూపంలో తీసుకుంటున్నారన్న ఆరోపణలు లేకపోలేదు. అవినీతికి అధికారులు పాల్పడుతున్నరన్న విషయం జిల్లా స్థాయి అధికారులకు తెలిసినప్పటికీ చర్యలు తీసుకోకపోవడంలో ఆంతర్యం ఏమిటో తెలియలేదని పలువురు ముక్కున వేలేసుకుంటున్నారు.

ఇద్దరిపై కౌన్సిలర్లు తీర్మాణం చేసి చైర్‌పర్సన్‌కు ఫిర్యాదు : పురపాలక సంఘంలో మెప్మా విభాగంలో టిఎంసి శ్రీనివాసులు రెడ్డి, సిఓ గిరిలు కొన్నేళ్లుగా విధులు నిర్వహిస్తూ అవినీతి అక్రమాలకు పాల్పడ్డారని మహిళ పట్ల దురుసుగా ప్రవర్తిస్తున్నారని, పొదుపు మహిళల నుంచి డబ్బులు వసూలు చేస్తున్నారని, ఈ అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకుని ప్రభుత్వంకు సరెండర్ చేస్తూ వారి స్థానంలో టిఆర్ఆర్ఓ క్యాడర్ గల వారిని నియమించాల్సిందిగా పలువురు కౌన్సిలర్లు తీర్మాణం చేసి ఇరువురిపై లిఖిత పూర్వకంగా చైర్‌పర్సన్ నజిమున్నీసా సాధిక్‌కు వినతిపత్రం అందజేశారు. విధులు పట్ల నిర్లక్ష్యం వహిస్తూ బాధ్యత లేకుండా వ్యవహరిస్తున్న ఇరువురిపై పూర్తి స్థాయిలో విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గతంలో ఇరువురిపై అవినీతి ఆరోపణలు ఉన్నప్పటికీ చర్యలు తీసుకోలేదని జిల్లా ఉన్నతస్థాయి అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని ముక్తకంఠంతో డిమాండ్ చేశారు.

హత్యకు టీడీపీ నాయకులు ప్రేరేపించారు

- లోకేష్ పాదయాత్ర సందర్భంగా మధ్యాహ్నం డిన్నర్ పెట్టుకున్నారు - పూటుగా మద్యం సేవించి రాత్రికి వైఎస్ఆర్‌సిపి కార్యకర్తను హత్య చేశారు - ప్రజా శక్తినగర్‌లో రౌడీ మూకలను అరికట్టండి - ఎస్పీని కలిసి మాట్లాడిన రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి, వైకాపా జిల్లా అధ్యక్షులు పైలా నరసింహయ్య

కురుబ శ్రీనివాస్ మృతదేహాన్ని పరిశీలిస్తున్న దృశ్యం

ఎమ్మెల్యేకు హత్య గురించి వివరిస్తున్న దృశ్యం

అనంతపురం, మార్చి 29 ప్రభాతవార్త బ్యూరో

అనంతపురం రూరల్ మండలం కక్కలపల్లి గ్రామానికి చెందిన వైకాపా కార్యకర్త కురుబ శ్రీనివాసులు హత్యకు తెలుగుదేశం పార్టీ నాయకులు ప్రేరేపించారని రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి ఆరోపించారు. హత్య ఘటనపై బుధవారం సాయంత్రం ఎస్పీ పక్కీరప్ప కాగినెల్లి, వైకాపా జిల్లా అధ్యక్షులు పైలా నరసింహయ్యతోపాటు కలిశారు. ముందుగా ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లిన ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి శ్రీనివాసులు భౌతిక కాయాన్ని పరిశీలించారు. అక్కడినుంచి మత్య జరిగిన ప్రదేశానికి వెళ్లారు. ఆ తర్వాత కక్కలపల్లి గ్రామానికి వెళ్లి శ్రీనివాసులు నివాసానికి చేరుకుని కుటుంబ సభ్యులతో మాట్లాడారు.. వారిని ఓదార్చారు. అనంతరం ఎస్పీని కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కురుబ శ్రీనివాసులు మా పార్టీలో చురుకైన కార్యకర్త అన్నారు. లోకేష్ పాదయాత్ర సందర్భంగా కాటిగాని కాలువ సమీపంలో మధ్యాహ్నం నుంచి తెలుగుదేశం పార్టీ నాయకులు డిన్నర్లు ఏర్పాటు చేసుకున్నారు. ఈ డిన్నర్‌లో పాల్గొన్న నిందితులు పూటుగా మద్యం తాగి వచ్చి రాత్రికి మా పార్టీ కార్యకర్తను హత్య చేశారన్నారు. ఈ హత్యకు తెలుగుదేశ పార్టీ నాయకులు ప్రేరేపించినట్లు తెలుస్తోంది. టీడీపీ మద్దతు దారులే ఈ ఘాతుకానికి పాల్పడ్డారు. ప్రజాశక్తి నగర్‌లో రౌడీ మూకలను అరికట్టండి, దౌర్జన్యాలు, వసూళ్లు, అమ్మాయిలను వేదించడం ఘటనలు ఎక్కువయ్యాయి. హత్యాప్రయత్నాలు, హత్యలు లాంటి నేరాల్లో పాల్గొంటున్నారు. గట్టి చర్యలు తీసుకోవాలని కోరారు.

02ATP27_02ATP27.qxd 29-03-2023 PM 10:55 Page 1

ఇన్‌చార్జ్ తహశీల్దార్ నియామకం

హిందూపురం టౌన్, మార్చి 29 ప్రభాతవార్త : హిందూపురం మండల ఇన్‌చార్జ్ తహశీల్దార్‌గా కొత్తచెరువు తహశీల్దార్ రామాంజనరెడ్డిని నయమిస్తూ జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. గతంలో ఇక్కడ పనిచేస్తున్న తహశీల్దార్ శ్రీనివాసులు గత ఏడాది ఆగస్టు 5వతేదీ బదిలీపై వెళ్లడంతో ఇన్‌చార్జ్ తహశీల్దార్‌గా చిలమత్తూరు తహశీల్దార్ నాగరాజు కొన్ని రోజులు కొనసాగారు. అనంతరం డిప్యూటి తహశీల్దార్ ప్రసాద్, ప్రస్తుతం పరిగి తహశీల్దార్ సౌజన్యలక్ష్మి ఇన్‌చార్జ్ తహశీల్దార్‌గా విధులు నిర్వహిస్తున్నారు. మరోమారు హిందూపురం మండలానికి ఇన్‌చార్జ్ తహశీల్దార్‌ను నియమిస్తూ ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు.

రోడ్డు ప్రమాదంలో వృద్ధుడు మృతి

ప్రమాదంలో మృతి చెందిన వెనెసన్

హిందూపురం, మార్చి 29 ప్రభాతవార్త : పట్టణంలోని సూగూరు క్రాస్ వద్ద బుధవారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో వెనెసన్ (78) అనే వృద్ధుడు అక్కడికక్కడే మృతి చెందాడు. పట్టణం లోని ఇందిరానగర్‌లో నివాసం వుంటున్న వెనెసన్ సూగూరు క్రాస్ వద్ద రోడ్డు దాటుతున్న సమయంలో గార్మెంట్స్ పరిశ్రమకు చెందిన బస్సు వెనకకు రావడంతో బస్సు కిందపడి వెనెసన్ తల పగిలి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించి మృతుని కుమారుడు నవీన్ ఫిర్యాదు మేరకు రెండవ పట్టణ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

బడుగుల పార్టీ తెలుగుదేశం

- ఘనంగా టిడిపి ఆవిర్భావదినోత్సవం

చిలమత్తూరు, మార్చి 29 ప్రభాతవార్త : బడుగు, బలహీనవర్గాల పార్టీ తెలుగుదేశంపార్టీ అని టిడిపి నాయకులు పేర్కొన్నారు. బుధవారం పిందావురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఆదేశాల మేరకు తెలుగుదేశంపార్టీ 41వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మండల కన్వీనర్ రంగారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా పార్టీ వ్యవస్థాపకులు ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి అనంతరం కేక్ కట్‌చేసి ఆవిర్భావసంబరాలను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ రాష్ట్ర కార్యదర్శి అంజనప్ప, బిసి సెల్ అధ్యక్షులు బాలాజీ, బేకరి గంగాధర్, మండల వైస్‌ఎంపిపి రామప్ప, శ్రీదేవి, లక్ష్మీదేవి, మైనార్టీ సెల్ ఖలీం, సజ్జప్ప, మాజీ సర్పంచు వేమనారాయణ, అశ్వర్థప్ప, నారాయణప్ప, వీరాపురం గంగప్ప, ఓబుళప్ప, టేకులోడు సర్పంచు బయపరెడ్డి, సామలపల్లి ఆంజనేయులు, ఆదినారాయణప్ప, భాస్కర్, రాజశేఖర్, తెలుగుయువత మల్లి, విజయ్, కార్యదర్శి శ్రీనివాస్, ఐటిడిపి నాగరాజు, రఫిక్, రామాంజి, నరసప్ప, మూర్తి, నరేష్, కదిరప్ప, ఈశ్వర్, మంజు, వేణు, నాగేంద్ర, చాండ్‌బాష, గంగాధర్, ముద్దన్న, కోడూరు నంజుండ, వెంకటేష్, వెంటసుబ్బయ్య, లింగప్ప, తదితర పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

ఎన్‌టిఆర్ విగ్రహం వద్ద కేక్ కట్ చేస్తున్న టిడిపి నాయకులు

బస్టాండ్ పార్కింగ్ స్థలం బహిరంగవేలం

వేలం నిర్వహిస్తున్న అధికారులు

లేపాక్షి, మార్చి 29 ప్రభాతవార్త : మండల కేంద్రంలోని లేపాక్షిలోని గ్రామ సచివాలయంలో బుధవారం గ్రామ సర్పంచు ఆదినారాయణ అధ్యక్ష తన వారపుసంత, బస్టాండ్ పార్కింగ్ స్థలానికి బహిరంగవేలం నిర్వహించారు. బస్టాండ్ పార్కింగ్ స్థలం వేలంపాటలో వది మంది పాల్గొన్నారు. ఇందులో పాతలేపాక్షికి చెందిన నరసింహమూర్తి 50 లక్షల రూపాయలకు వేలం దక్కించుకున్నట్లు పంచాయతీ కార్యదర్శి నాగేంద్ర తెలిపారు. అదేవిధంగా వారపుసంత మార్కెట్‌కు సంబంధించి ముగ్గురు వేలంలో పాల్గొనగా లేపాక్షికి చెందిన నయాజ్ 2.85 లక్షల రూపాయలకు వేలం దక్కించుకున్నారు. వేలం పాట వద్ద ఎస్‌ఐ మునీర్‌అహమ్మద్ బందోబస్తు ఏర్పాటు చేశారు.

ఘనంగా తెలుగుదేశంపార్టీ ఆవిర్భావ దినోత్సవం

కేక్‌కట్ చేస్తున్న తెదేపా నాయకులు

బ్రహ్మసముద్రం మార్చి 29 ప్రభాతవార్త, : తెలుగుదేశంపార్టీ 41వ ఆవిర్భావ దినోత్సవంను మండలకన్వినర్ శ్రీరాములు అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని స్థానిక సర్కిల్‌వద్దవున్న యన్‌టి రామారావు విగ్రహంవద్ద కళ్యాణదుర్గం తెదేపా ఇన్‌చార్జ్ మాదినేని ఉమామహేశ్వరనాయుడు అదేశాల మేరకు మండలంలోని తెదేపా కార్యకర్తలు నాయకులు విగ్రహానికి పూలమాలవేసిన అనంతరం అవిర్భావ దినోత్సవంకు కేక్‌కటోచేసి ఘనంగా నిర్వహించారు.అనంతరం కన్వినర్ మాట్లాడుతూ పరిపాలనా వికేంద్రికరణలో భాగంగా సమితి వ్యవస్థను రద్దుచేసి మండలాల వ్యవస్థను ప్రవేశపెట్టి ప్రజలకు అనుకూలంగా పరిపాలన వుండాలని చేసింది యన్‌ఆర్ కృషి తెలుగుదేశం పార్టీకే దక్కుతుందని బడుగు బలహీన వర్గాల అశాజ్యోతిగా వెలిగిన యన్‌టిఆర్ తెదేపాపార్టీ స్థాపించి 41 సంవత్సరాలు పూర్తిచేసున్న సందర్భంగా మునుముందు పార్టీ ప్రజలకు నాయకులకు అండగావుంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో మండలంలోని కీర్యకర్తలు,నాయకులు పెద్దఎత్తున పాల్గోన్నారు

బార్ అసోషియేషన్ అధ్యక్షుడిగా న్యాయవాది దేవేంద్ర

- బార్ అసోషియేషన్ అభివృద్ధి కోసం కృషి చేస్తా

బార్ అసోషియేషన్ అధ్యక్షుడు న్యాయవాది దేవేంద్ర

కళ్యాణదుర్గం టౌన్, మార్చి 29 ప్రభాతవార్త : పట్టణ కేంద్రంలోని జూనియర్ సివిల్ కోర్టు న్యాయవాదుల బార్ అసోషియేషన్ అధ్యక్షుడిగా సీనియర్ న్యాయవాది దేవేంద్ర ఏకగ్రీవంగా నియమితులయ్యారు. న్యాయవాదులంతా ఆయనను ఏకగ్రీవంగా బార్ అసోషియేషన్ అధ్యక్షుడిగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా తనను ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు, తోటి న్యాయవాదులకు, కోర్టు సిబ్బందికి, న్యాయవాది దేవేంద్ర ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. కళ్యాణదుర్గం న్యాయవాదుల సంక్షేమానికి తాను నిరంతరం కృషి చేస్తానని ఆయన తెలిపారు. గతంలో ఒక్కసారి కళ్యాణదుర్గం బార్ అసోషియేషన్ అధ్యక్షుడిగా కూడా దేవేంద్ర పని చేశారు. ఇప్పుడు రెండోసారి కూడా ఏకగ్రీవంగా బార్ అసోషియేషన్ అధ్యక్షుడు దేవేంద్రను న్యాయ వాదులు ఎన్నుకున్నారు.

ఘనంగా తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం

టిడిపి జెండాను ఆవిష్కరిస్తున్న దృశ్యం

బెలుగుప్ప, మార్చి 29 ప్రభాతవార్త : మండల కేంద్రంలో బుధవారం రోజు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా 41వ ఆవిర్భావ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ మండల నాయకులు మల్లికార్జున, పెద్ద తిప్పయ్య మాట్లాడుతూ.. ఆనాడు నందమూరి తారక రామారావు 1982, మార్చి 29తేదిన టిడిపిని స్థాపించారని ఆనాడు రాజకీయాలు అంటే ఎవరికీ తెలియనప్పుడు బిసిలకు, ఎస్సీ, ఎస్టీలకు రాజకీయంలో అవకాశం కల్పించి తెలియజేశారు. ఆ మహానుభావుడు మండల వ్యవస్థను ఏర్పాటు చేశారు. ఆస్తిలో మహిళలకు సైతం సమాన హక్కులు కల్పించారు. ఎన్నో పథకాలను ప్రవేశ పెట్టారు. ఆయన చలవ వల్ల టిడిపి పార్టీ ఆంధ్రప్రదేశ్, తెలంగాణల్లో సైతం విస్తరించిందన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం వల్ల ఎన్నో కార్యక్రమాలను ఈ రోజుచేపట్టరన్నారు. ఆనాటి సీనియర్ నాయకులు వెంకట రామిరెడ్డికి పార్టీ కార్యాలయంలో సన్మానించారు. అందులో భాగంగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు, నివాళులు అర్పించారు. జెండా ఆవిష్కరించారు. అనంతరం ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ ప్రసాద్, రాధాకృష్ణ, సర్పంచు రాము, కంచిరాముడు, తెలుగుదేశం మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

దేశ రాజకీయ రంగంలోకి తారాజువ్వలా దూసుకొచ్చిన తేదేపా పార్టీ

- దార్శనికుడు చంద్రబాబు హయాంలోనే ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి - టిడిపి నాయకులు

ఎన్టీఆర్‌కు నివాళులు అర్పిస్తున్న టిడిపినేతలు

కుందుర్పి, మార్చి 29 ప్రభాతవార్త : ప్రజల ఆకాంక్షల మేరకు, తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించిన 41 సంవత్సరాలు అయ్యింది. పార్టీ ఘన చరిత్రను ప్రజలకు తెలియజేయాలనే సంకల్పంతో అనంతపురం జిల్లా, కళ్యాణదుర్గం నియోజకవర్గం టిడిపి ఇన్‌చార్జ్ మాదినేని ఉమా మహేశ్వర నాయుడు సూచనల మేరకు బుధవారం ఉదయం మండల కేంద్రమైన కుందుర్పిలో స్థానిక రావిచెట్టు కట్ట మీద తెలుగుదేశం పార్టీ వ్యవస్థాక దినోత్సవాన్ని కుందుర్పి మండల పార్టీ ఘనంగా నిర్వహించింది. ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం టిడిపి జెండాను ఆవిష్కరించారు. కేక్ కట్ చేసి పార్టీ నేతలకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 1982లో మార్చి 29న హైదరాబాద్‌లోని ఎమ్మెల్యే క్వాటర్స్‌లో టిడిపి పార్టీని అధికారికంగా ఎన్టీఆర్ ప్రకటించారన్నారు. అట్టడుగు వర్గాలకు ఆదుకుని, నిరుపేదల కన్నీరు తుడిచి, వారికి తెల్లన్నం (రేషన్ బియ్యం) తినిపించిన మహానీయుడు ఎన్టీఆర్ అన్నారు. 50 రూపాయలకే ఒక యూనిట్ విద్యుత్ అందించిన ఆశదీపం అన్నారు. ఆడపడుచులకు ఆస్తిలో హక్కులు కల్పించింది ఎన్టీఆర్ అన్నారు. బెస్తరపల్లి గ్రామంలో సూర్యుడు ఉదయిస్తున్న సమయంలోనే పార్టీ వ్యవస్థాపక దినోత్సవాన్ని జరిపి కార్యకర్తల్లో నూతన ఉత్సాహాన్ని నింపారు. ఈ కార్యక్రమంలో కుందుర్పి మండలంలోని వివిధ గ్రామాల నుంచి టిడిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

నేడు శ్రీరామనవమి వేడుకలు

-సునీత శంకర్‌నాయక్ ఆధ్వర్యంలో ఈశ్వరుని విగ్రహావిష్కరణ, ఎడ్లబండ్ల పోటీలు

హోమం నిర్వహిస్తున్న దృశ్యం

గోరంట్ల, మార్చి 29 ప్రభాతవార్త : శ్రీరామనవమిని పురస్కరించుకుని ప్రతి ఏటా ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఎడ్ల బండ్ల పోటీలతో పాటు కరావుల పల్లితాండా వద్ద ఆంజనేయస్వామి దేవాలయం వద్ద 60 లక్షల వ్యయంతో పారిశ్రామికవేత్త సునీత శంకర్‌నాయక్ ఏర్పాటు చేసిన ఈశ్వరుని విగ్రహాన్ని గురువారం ఆవిష్కరించనున్నట్లు సునీత శంకర్ నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా బుధవారం శంకర్‌నాయక్ కుటుంబసభ్యులు పది మంది పురోహితులతో హోమాలు, ప్రత్యేక పూజా కార్ యక్రమాలు నిర్వహించారు. గురువారం ఉదయం కరావులపల్లితాండ, గడ్డంతాండా, కల్లితాండా, కొత్తపల్లితాండా, పెడబల్లితాండా గిరిజన మహిళలు భారీ ఎత్తున జ్యోతులతో ఊరేగింపుగా తరలివచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం మధ్యాహ్నం నుండి వందల సంఖ్యలో ఎడ్లబండ్ల పోటీలను నిర్వహించి బహుమతులు అందచేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా పోటీల్లో పాల్గొనాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో లాయర్ తిప్పేనాయక్, కరావులపల్లి గంపల రమణారెడ్డి, జెడ్‌పిటిసి పాలే జయరాంనాయక్, మందలపల్లి ముసలిరెడ్డి, పెడబల్లి శీననాయక్, హరిబాబునాయక్, బజ్జినాయక్, తదితరులు పాల్గొన్నారు.

శ్రీరామనవమి పురస్కరించుకుని రాతిదూలం పోటీలు

రాతిదూలం పోటీలను ప్రారంభిస్తున్న సర్పంచు

గోరంట్ల, మార్చి 29 ప్రభాతవార్త : పట్టణంలోని వంజువ ఆంజనేయస్వామి ఆలయం వద్ద శ్రీరామనవమి వేడుకలను పురస్కరించుకుని బుధవారం ఎర్రచౌడమ్మ పూజారి శివ నేతృత్వంలో భక్షం అంజనప్ప, రవీందర్‌రెడ్డి, బక్షం ఎంకప్పల ఆధ్వర్యంలో రాతిదూలం పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో ఏడు జతల ఎద్దులు పాల్గొన్నాయి. ఈ పోటీలను పంచాయతీ సర్పంచు సరోజానాగేనాయక్ పూజలు నిర్వహించి ప్రారంభించారు. ఇందులో ఎర్రచౌడమ్మ పూజారి శివ వృషభాలు 3 వేల అడుగులు లాగి మొదటి విజేతగా నిలిచాయి. మొదటి విజేతకు బహుమతిగా 15 తులాల వెండిని, చాకలి నాగరాజు వృషభాలు 2687.5 అడుగులతో ద్వితీయస్థానంలో నిలిచాయి. రెండవ విజేతకు 9 తులాల వెండి, బక్షం అంజనప్ప వృషభాలు 2562.10 అడుగులతో తృతీయస్థానం సాధించాయి. వీరికి 6 తులాల వెండి, చాకలి శీన వృషభాలు 2540.11 అడుగులతో నాల్గవ స్థానంలో నిలిచాయి. వీరికి మూడు తులాల వెండిని, సిరగంవాండ్లపల్లి వెంకటశివ వృషభాలు 2323.4 అడుగులతో ఐదవ స్థానంలో నిలిచాయి. వీరికి రెండు తులాల వెండి అందచేశారు. విజేతలకు మాజీ పట్టణ కన్వీనర్ మేదర శంకర, చౌడమ్మపూజారి శివ చేతుల మీదుగా బహుమతులు అందచేశారు. ఈ కార్యక్రమంలో చిట్టా తులసికుమార్, భానుప్రకాష్, ఎంపిటిసి సోమశేఖర్, అడవి శంకర, నరసప్ప గారి వెంకటశివ, పెద్దఎత్తున గ్రామస్తులు పాల్గొన్నారు. హాజరైన వారికి భోజనంతో పాటు పానకం పంపిణీ చేశారు.

వైఎస్ఆర్ ఆసరా మూడవ విడత మెగా చెక్కు ఆవిష్కరణ కార్యక్రమం

- హాజరైన ఎమ్మెల్యే శంకర్‌నారాయణ

పలాభిషేకం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే, మహిళలు

రొద్దం, మార్చి 29 ప్రభాత వార్త : మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో వైఎస్ఆర్ ఆసరా మూడవ విడత మెగా చెక్కు ఆవిష్కరణ కార్యక్రమానికి పెనుకొండ ఎమ్మెల్యే శంకర్‌నారాయణ హాజరై వైఎస్ఆర్ మూడవ విడత చెక్కు ఆవిష్కరించి మాట్లాడారు. సీయం జగన్ వైఎస్ఆర్ ఆసరా మూడవ విడత సాయాన్ని లబ్దిదారులకు ఖాతాల్లోకి జమ చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా సీయం జగన్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించి వైఎస్ఆర్ ఆసరా మోగా చెక్కును లబ్దిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో రొద్దం మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్‌నారాయణపై మంగమ్మ అనే మహిళ పూల వర్షం కురిపించి కృతజ్ఞతలు తెలియజేసింది.

బోయ సామాజిక వర్గంతో యువనేత ముఖాముఖి

సమావేశంలో మాట్లాడుతున్న లోకేష్

పెనుకొండ – రొద్దం మార్చి 29 ప్రభాతవార్త : బోయ కురుబ సమాజిక వర్గ యువతతో నారాలోకేష్ ముఖాముఖిగా మాట్లాడారు. బిసిలకు నిజమైన ఆర్థిక, రాజకీయ, సామాజిక స్వాతంత్ర్యం వచ్చింది 1983 లో స్థానిక సంస్థలో బిసిలకు 20 శాతం ఎన్టీఆర్ ఆవకాశం కల్పించారన్నారు. దీన్ని 34 శాతంగా చేసింది చంద్రబాబునాయుడేనని.. ఎమ్మెల్యే, ఎంపి, రాజ్యసభ సభ్యులు ఎమ్మెల్సీలు, మంత్రి పదవులు బిసీలకు అత్యధికంగా ఇచ్చిన ఘనత టిడిపిదేన్నారు. బిసి సాధికారత సమితులతో బిసి సంక్షేమానికి పెద్ద పీట వేసిందని టిడిపి పార్టీనేనన్నారు. టిడిపి పాలనలో బోయ కార్పొరేషన్‌కు సవత్సరానికి రూ. 300 కోట్లు చొప్పున నిధులు కేటాయించడం జరిగిందన్నారు. బోయలను ఎస్టీ జాబితలో చేర్చేందుకు 2017 లో అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపిచడం జరిగిందన్నారు. కేంద్రం ఇటీవల 15 కులాలను ఎస్టీ జాబితాలో చేర్చింది. కానీ ఏపీ ప్రభుత్వం కనీసం మన రాష్ట్రంలోని కొన్ని కులాలను ఎస్టీ జాబితాలో చేర్చేందుకు నోరెత్తలేదన్నారు. టిడిపి పాలనలో మేం వివిధ సామాజిక వర్గాలకు ఎంతో ఖర్చు పెట్టామో, వైసీపీ ఎంత ఖర్చు పెట్టిందో బహిరంగ చర్చకు సిద్ధమని పాదయాత్ర ప్రారంభం నుంచి సవాల్ చేస్తున్నా ఏవరూ ముందుకు రాలేదన్నారు. కురుబ కమ్యూని టి భవనాలు కట్టేందుకు ఉమ్మడి అనంతపురం జిల్లాకు కు రూ. 10 కోట్లు కేటాయించాం. భవనాలు 90 శాతం పూర్తి చేసాం. వైసీపీ అధికారంలోకి వచ్చాక మిగిలిన 10శాతాన్ని పూర్తిచేయకుండా వదిలేసారన్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో గొరైలు కొనేందుకు రూ. 25 కోట్లు నిధులు మంజూరు చేసామని అలాగే రూ. 4 లక్షల లోన్లులో 50 శాతం సబ్సిడీలు ఇచ్చామనా ర్నారు. కురుబ కార్పొరేషన్‌కు వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఒక్క రూపాయి కూడా కేటాయించలేదన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా బిసిలపై వైసీపీ ప్రభుత్వం అక్రమ కేసులు పెడుతోందని ఇప్పటి వరకు 26 వేల అక్రమ కేసులు పెట్టారన్నారు. బిసిలను రక్షించేందుకు బిసి అట్రాసిటి చట్టం తెస్తామని మానటరింగ్ కమిటీలు జిల్లా స్థాయిలో నియమించి పటిష్ట చట్టాలు అమలు చేయిస్తామన్నారు.

ముఖాముఖి లో ప్రశ్న: జవాబులు

రమణ: మా జిల్లాలో బోయ, కురుబలకు రాజకీయ భద్రత కల్పించాలి

లోకేష్: వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చించే అంశంపై టిడిపి కేంద్రంతో మాట్లాడింది. అధికారంలోకి వచ్చాక ఎస్టీ జాబితాలో చేర్చేందుకు చర్యలు తీసుకుంటాం

గిరి: కురుబలు బిసి-బి కేటరిగిలో ఉంది. రిజర్వేషన్ పరంగా పోటి ఎక్కువగా ఉంది. బిసి:-బి నుంచి వేరే కేటగిరిలోకి మార్చాలి.

లోకేష్: ఈ విషయాన్ని బిసి కమిషన్ పరిశీలిస్తోంది. మేం అధికారంలోకి వచ్చాక దాన్ని పరిశీలించి నిర్ణయం తీసుకుంటాం. కురుబలకు ఆవకాశాలు తగ్గుతున్నాయంటే దానికి కారణం జగన్‌రెడ్డి. కురుబల ఉద్యోగాల కోసం కాకుండా ఉద్యోగాలిచ్చే స్థాయి గురించి ఆలోచించాలి.

బాలకృష్ణ: మేం వాల్మీకి సామాజిక వర్గం . మీరు అధికారంలోకి వచ్చాక మాకు ఎటువంటి సంక్షేమ పథకాలు అమలు చేస్తారు;?

లోకేష్: వాల్మీకులకు కార్పొరేషన్ పెట్టి నిధులు కేటాయించి, ఖర్చు చేసింది చంద్రబాబు. మేం అధికారంలోకి వచ్చాక గతంలో అమలు చేసిన సంక్షేమ పథకాలను యథావిధిగా కొనసాగిస్తాం. జగన్‌రెడ్డి పాలనలో వాల్మీకిలు తీవ్రంగా మోసపోయారు.

నాగేంద్ర: మేం కురుబ సామాజిక వర్గం అమరావతి రాజధానిలో మాకుల దైవం కనకదాసు దేవాలయం నిర్మించాలి. మాకు గొరైల యూనిట్లు ఇవ్వాలి, వీరప్ప గారి దేవాలయాలు నిర్మించాలి.

లోకేష్: కనకదాసు జయంతిని రాష్ట్ర పండుగగా నిర్వహిస్తాం. గతంలోనే ననునే హామీ ఇచ్చి ఉన్నారు. వీరప్ప గారి దేవాలయం నిర్మాణం అందులో అర్చకుల నియామకానికి ప్రభుత్వం నిధులు కేటాయిస్తారు.

రామప్ప: వాల్మీకి బోయల్లో చదువుకున్న యువతకు రాజకీయ పదవులు కేటాయించాలి.

లోకేష్: పార్టీలో కష్టపడి పని చేసే వారికి ప్రధాన్యత ఇస్తాం . సీనియర్ జూనియర్ అనేక భేదాలు నేను చూడను. రాజకీయంగా పైకి రావాలకునే వారు క్షేత్రస్థాయిలో కష్టపడాలి.

ఆంజినేయులు, వాల్మీకి బోయల్ని కేవలం 4 జిల్లాల వారినే ఎస్టీ జాబితాలో చేరుస్తారా ? రాష్ట్ర మంతా చేరుస్తారా ?

లోకేష్: ఎస్టీల ప్రయోజనాలు దెబ్బతినకుండా వాల్మీకి బోయల్ని ఎస్టీజాబితాలో చేరుస్తాం.

రమేష్: హిందూపురం పార్లమెంటు నియోకవర్గంలో వాల్మీకులకు సీటు ఇవ్వాలి . వాల్మీకిలపై వైసీపీ ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసులు మీరు అధికారంలోకి వచ్చాక రద్దు చేయాలి

లోకేష్: వైసీపీ పెట్టే అక్రమ కేసుల్లో నేను కూడా బాధ్యుడనే అక్రమ కేసులపై పోరాడుతున్న వారిపైన వైసీపీ ప్రభుత్వం కేసులు పెడుతోంది. చదువుకున్న వారిపై కుట్రపూరితంగా కేసులు పెడుతోంది. చట్టాన్ని ఉల్లంఘించి అక్రమ కేసులు పెట్టిన అధికారులపై జ్యూడిషియల్ విచారణ చేసి వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం. జనాభా దామాషా ప్రకారం రాజకీయంగా ప్రోత్సహిస్తాం.

ఘనంగా టిడిపి ఆవిర్భావ దినోత్సవం

పార్టీ ఆవిర్భావ దినోత్సం నిర్వహించుకుంటున్న తెదేపా నాయకులు దృశ్యం

వుట్టవర్తిటౌన్, మార్చి 29, ప్రభాత వార్త : తెలుగుదేశంపార్టీ ఏర్పడి 41 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆ పార్టీ నాయకులు ఘనంగా ఆవిర్భావ దినోత్సవాన్ని జరుపుకున్నారు. బుధవారం పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పట్టణ తెదేపా కన్వీనర్ రామాంజినేయులు ఆధ్వర్యంలో టిడిపి జెండాను ఆవిష్కరించారు. అలాగే హనుమాన్ సర్కిల్‌లో టిడిపి జిల్లా కార్యదర్శి సామకోటి ఆదినారాయణ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలుచేసుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, తెలుగువారి ఆత్మగౌరవం చాటి చెప్పే విధంగా ఆ నాడు ఎన్‌టిఆర్ పార్టీని స్థాపించి 9 నెలల అల్పవ్యవధిలోనే అధికారంలోకి వచ్చిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. పేదలకు అనేక పథకాలు అమలు చేశారని గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ సెల్ రాష్ట్ర కార్యదర్శి మహమ్మద్ రఫి, నాయకులు సుధాకర్, దెయ్యాల ఉమాపతి యాదవ్, బేకరి నాయుడు, చెన్నకేశవ నాయుడు, ఐటిడిపి అధ్యక్షులు జయప్రకాష్, మాలమనోహర్ తదితరులు పాల్గొన్నారు.

రైతులకు టార్పాళ్లు పంపిణీ చేసిన సర్పంచ్

- సద్వినియోగం చేసుకోవాలన్న సర్పంచ్ బోయ రామాంజినేయులు

ఉరవకొండ, మార్చి 29 ప్రభాత వార్త : మండల పరిధిలోని రేణిమాకులపల్లి గ్రామంలో బుధవారం రైతులకు వ్యవసాయశాఖ ద్వారా టార్పాళ్ల పంపిణీ కార్యక్రమం జరిగింది. స్థానిక రైతు భరోసా కేంద్రం వద్ద జరిగిన కార్యక్రమానికి సర్పంచ్ బోయ రామాంజినేయులు ముఖ్య అతిధిగా హాజరై 60 మంది రైతులకు ప్రభుత్వం 50శాతం రాయితీతో అందించిన టార్పాళ్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పండించిన పంటలను ఎండ, వానల నుండి కాపాడుకోవడానికిగాను ప్రభుత్వం టార్పాళ్లను రాయితీతో అందిస్తోందని వాటిని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయశాఖ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

ఎన్ఎంఎంఎస్ స్కాలర్‌షిప్‌కు ఎంపికైన ఆమిద్యాల విద్యార్థిని జి.జ్యోతిర్మయి

- సూపర్ 60 శిక్షణకు అర్హత సాధించిన ఐదుగురు విద్యార్థులు

ఎన్ఎంఎస్ స్కాలర్‌షిప్‌కు ఎంపికైన విద్యార్థిని జి.జ్యోతిర్మయి

ఉరవకొండ, మార్చి 29 ప్రభాతవార్త : నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్ షిప్ (ఎన్ఎంఎంఎస్)కు మండల పరిధిలోని ఆమిద్యాల జెడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన జి.జ్యోతిర్మయి ఎంపికైందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.వి.నాగమంజుల బుధవారం తెలిపారు. విద్యార్థినికు వచ్చే విద్యా సంవత్సరం నుండి 4 సంవత్సరాలపాటు నెలకు 1,000 రూపాయల చొప్పున స్కాలర్‌షిప్ అందుతుందన్నారు. పాఠశాలకు చెందిన 10 మంది విద్యార్థులకు ఉపాధ్యాయులు ఎం.రామ్మోహన్, ఎస్.రేణుకదేవి శిక్షణ ఇవ్వగా ఇందులో ఒకరు ఎన్ఎంఎంఎస్ స్కాలర్‌షిప్‌కు, మరో ఐదుగురు విద్యార్థులు యశ్వంత్, అనురాధ, ధరణి, యశోద, ఉషశ్రీ నిస్వార్థ సంస్థ అందించే సూపర్-60 ఉచిత శిక్షణకు ఎంపికయ్యారని వివరిస్తూ శిక్షణ ఇచ్చిన ఉపాధ్యాయులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రామమోహన్, బండి శ్రీనివాసులు, పద్మజ. రేణుకాదేవి, ఫయాజున్నీసాబేగం తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాలిటెక్నిక్‌లో పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

- కళాశాల అభివృద్ధిలో పూర్వ విద్యార్థులు భాగస్వాములు కావాలన్న ప్రిన్సిపాల్

ఉరవకొండ, మార్చి 29 ప్రభాతవార్త : మండల పరిధిలోని చిన్నముష్టూరు గ్రామంలోగల ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో బుధవారం పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం సందడిగా జరిగింది. కార్యక్రమానికి ప్రిన్సిపాల్ కె.అఙ్రాప్ అలీ ముఖ్య అతిధిగా హాజరుకాగా కళాశాల అలూమ్ని అసోసియేషన్ సొసైటీ అధ్యక్షులు సెజల సురేష్ అధ్యక్షతన చదువుకున్న కళాశాల వేదికగా పూర్వ విద్యార్థులు కలుసుకొని చదువుకునే రోజులను గుర్తుచేసుకున్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ కె.అఙ్రాప్ అలీ, ట్రిపుల్ యియి విభాగాధిపతి వై.సురేష్‌బాబు, సివిల్ ఇంజనీరింగ్ శాఖాధిపతి డా॥ఎన్.సులోచన, జనరల్ సెక్షన్ శాఖాధిపతి ఎస్.అలీహాప్ హుసేన్

03ATP29_03ATP29.qxd 29-03-2023 PM 11:40 Page 1

ఆత్మకూరులో ఘనంగా తెలుగుదేశం పార్టీ ఆవిర్భవ దినోత్సవ వేడుకలు

ఆత్మకూరు మార్చి 29 ప్రభాతవార్త

మండల కేంద్రమైన ఆత్మకూరులో 41వ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ సృష్టి కర్త కీర్తిశేషులు స్వర్గీయ నందమూరి తారక రామారావు చిత్రపటానికి తెదేపా నాయకులు పూలమాలలు వేసి నివాళులరి ్పంచడం జరిగింది. అనంతరం టీడీపీ జెండాను హిందూపురం పార్లమెంట్ అధికార ప్రతినిధి శంకర్ చౌదరి, మండల కన్వీనర్ శ్రీనివాసులు ఆవిష్కారించారు. ఈ సందర్భంగా స్థానిక తెలుగుదేశం నాయకులు మాట్లాడుతూ నందమూరి తారక రామారావు సేవలు, తెదేపా అధినేత నారా చంద్రబాబు నాయుడు ముందు చూపు, అభివృద్ధి, సంక్షేమం, సేవలును కొనియాడారు. రామారావు టీడీపీని ఏర్పాటు చేసిన తర్వాత ప్రజలకు ఎంతో సేవ చేశారన్నారు. చంద్రబాబు నాయుడు పార్టీ అభివృద్ధి కోసం ఎనలేని కృషిచేస్తున్నా రన్నారు. తెలుగుదేశం పార్టీ బలోపేతం కోసం ప్రతి కార్యకర్త, నాయకులు సైనికులుగా కష్టపడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ శ్రీనివాసులు, హిందూపురం పార్లమెంట్ అధికార ప్రతినిధి శాశంక్‌చౌదరి, మాజీ కన్వీనర్లు మనోరంజన్, వెంకటనారాయణ, సూర్యనారాయణ, అనుమప్ప చౌదరి, నాయీ బ్రహ్మణ సాధికార కమిటీ సభ్యులు ఆనంద్, రైతు సంఘం అధ్యక్షులు రవీంద్రరెడ్డి, గ్రామ కమిటీ సభ్యులు బొమ్మ య్య, మైనార్టీ సెల్ అధ్యక్షులు బాబా, చికన్ వల్లి, ఎస్సీ సెల్ అధ్యక్షులు ఓబుళేసు, పార్లమెంట్ మహిళ అధికార ప్రతినిధి పెద్దలక్ష్మమ్మ, తెదేపా మండల నాయకులు అక్కులప్ప, గాలి నరసింహులు, పోతన్న, మల్లన్న, తెలుగు యువత అధ్యక్షులు అంకె ఆనంద్, పోతన్న, వెంకటేసులు, తెదేపా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

తెదేపా జెండాను ఆవిస్కారిస్తున్న తెలుగుదేశం నాయకులు

తెలుగువారి ఆత్మగౌరవం కోసం పుట్టిన పార్టీ తెలుగుదేశం పార్టీ
- టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ బండారు శ్రావణిశ్రీ

శింగనమల, మార్చి 29 ప్రభాతవార్త

తెలుగువారి ఆత్మగౌరవం కోసం పుట్టిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ బండారు శ్రావణిశ్రీ పేర్కొన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ఆమెనివాసంలో తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించి 41 వసం తాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఎన్టీఆర్ చిత్రపటానికి ఘనంగా నివా ళులు అర్పించి తెలుగుదేశం పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.. తెలుగు ఆత్మగౌరవాన్ని నలు దిశలకు ఇనుమడింప జేసిన పార్టీ తెలుగుదేశం పార్టీ ని భవిష్యత్తు తరాలకు పోరాడే పార్టీ టీడీపీ అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ గుత్తా ఆదినారాయణ, సీనియర్ నాయకులు ఈశ్వర్‌రెడ్డి, మాజీ జడ్పిటిసి శాలిని దొర, పసుపుల హనుమంతరెడ్డి, ఉమాపతినాయుడు, పొడ్రాల రవీంద్ర, పెద్ది రెడ్డి, జిని బాబు, చల్లా నాగరాజు, పెరవాలి చిదానందనాయుడు, గుర్రం లక్ష్మినారాయణ, చిన్న రాయుడు, చిదంబర దొర, ఎరిస్వామి, గుత్తా హరి, రమణప్ప, నల్లపరెడ్డి లక్ష్మికాంతరెడ్డి, రామచంద్రనాయుడు, పెట్రోల్ బంక్ సుబ్బు, శివ శంకర్‌రెడ్డి, బాబ్ జాన్, జొన్న రామయ్య, సర్పంచు రమేష్, గోవర్ధన్‌రాజ్, మల్లికార్జున, అశోక్, కల్లుమడి చిట్టి, చెన్నయ్య, ఓబులపతి, పెద్దన్న, బాబా ఫకృద్దీన్, గరుడ మేకరరెడ్డి, బోయ ఆర్చర్, సత్తి, ఖాదర్ వలి, ఓబులేసు, హనుమంతు, నరసింహులు, కుళ్లాయప ్ప, లక్ష్మినారాయణ, బండ్ల పల్లి శంక ర్‌రెడ్డి, శివారెడ్డి, రాము, రమణ, నాయుడు, ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

టిడిపి జెండాను ఆవిష్కరిస్తున్న బండారు శ్రావణిశ్రీ

టిడిపి విజయం తధ్యం - పామిడిలో ఘనంగా టిడిపి ఆవిర్భావ దినోత్సవం

పామిడి, మార్చి 29 ప్రభాతవార్త

రాబోవు ఎన్నికల్లో టిడిపి విజయం తధ్యం అని ఆపార్టీ రాష్ట్ర రైతువిభాగం కార్యదర్శి బొల్లు శ్రీనివాసరెడ్డి, రూరల్ కన్వీనర్ ముసలిరెడ్డి, పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు జింకల రామకృష్ణ, వడ్డేశివ పేర్కొన్నారు. తెలుగుదేశంపార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలతో ఘనంగా నివాళులు అర్పించిన ఆపార్టీ శ్రేణులు కేక్‌కట్ చేసి సంబరాలను జరుపుకున్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ 1984లో టిడిపిని స్థాపించి అనతికాలంలో అధికారాన్ని అందిపుచ్చుకుని ప్రజాభ్యున్నతిని ఆకాంక్షిస్తూ అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారకరామారావు మహోన్నతుడని కొనియాడారు. ప్రజా సంక్షమమే టిడిపి లక్ష్య ం అన్నారు. పార్టీ నిర్మాణం కోసం అహర్నిశలు కృషి చేస్తున్న కార్యకర్తల సంక్షేమానికి నారా లోకేష్ ఆధ్వర్యంలో మూల నిధిని సమకూర్చటం జరిగిందంటూ కష్టాల్లో ఉన్నటువంటి కర్యకర్తలను ఆదుకోవటానికి మూలనిధి దోహద పడుతుందన్నారు. రాష్ట్ర విభజన అనంతరం లోటుబడ్జెట్ ఉన్నప్పటికీ ప్రజాభ్యున్నతి కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తూ రాష్ట్రాభివృద్ధికి పాటుపడ్డ ఘనత చంద్రబాబు నాయుడుకే దక్కుతుందని తెలియజేశారు. వైసీపీ జిమ్మిక్కులు ఇక సాగవని ప్రజలు చంద్రబాబునాయుడు పక్షాన ఉన్నారని భవిష్యత్తు టిడి పిదే నని తెలియజేస్తూ కార్య కర్తలంతా ప్రజలతో మమే కమై పార్టీ గెలుపుకు సైనికుల్లా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈకార్య క్రమంలో నగరపం చాయతీ మాజీ చైర్మెన్ గౌస్‌పీర, మాజీ ఎంపీటీసీ సభ్యులు జింకల సంజీవ, నల్లబోతుల శ్రీనివాసులు, మైనార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మహమ్మద్‌రఫీ, నాయకులు కుమార్, సుంకప్ప, షేక్షావలి, రంగనాయకులు, రామాంజనేయులు, కరూరు శివశంకర్, రామలింగారెడ్డి తదితరులు పాల్గొనా ్నరు.

ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న టిడిపి శ్రేణులు.

ఆంధ్రుల ఆత్మగౌరవ నినాదంతో పార్టీ ఆవిర్భావం
- మాజీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్ చౌదరి - ఘనంగా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

అనంతపురం అర్బన్, మార్చి 29 ప్రభాతవార్త

ఆంధ్రుల ఆత్మగౌరవ నినాదంతో తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించిందని మాజీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్‌చౌదరి పేర్కొన్నారు. బుధవారం తెలుగుదేశం పార్టీ అర్బన్ కార్యాలయంలో 41వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన మాజీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్ చౌదరి ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 1982లో ఆంధ్రుల ఆత్మగౌరవ నినాదంతో నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించారని గుర్తు చేశారు. గతంలో ముఖ్యమంత్రులు ఢిల్లీ నుంచి నామినేటెడ్ అయ్యేవారని, అటువంటి సంస్కృతిని లేకుండా చేశారన్నారు. ప్రపంచ దేశాలలో తెలుగుజాతి ఔనత్యాన్ని చాటారన్నారు. పేద వాడి కోసమే పార్టీ ఆవిర్భవించిందని, ఆశయాల కోసం అనునిత్యం ముందుకు సాగుదాం అన్నారు. కార్యక్రమంలో మారుతి కుమార్ గౌడ్, డిష్ నాగరాజు, సుదాకర్ యాదవ్, కూచి హరి, రాజారావు, డాక్టర్ లక్ష్మి ప్ర సాద్, లాయర్ శ్రీధర్, బంగినాగ, బాలప్ప, రాయల్ రఘు, ఆటో శంకర్, ముబారక్, పూల బాషా, సున్నం శ్రీనివాసులు, జానకీ, వెంకట లక్ష్మి, వరలక్ష్మి, దేవి, శంకరమ్మ, కృష్ణవేణి, తదితరులు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న వైకుంఠం ప్రభాకర్ చౌదరి, టిడిపి నేతలు

పామిడిలో డెంగ్యూ కేసులు నమోదు
- బిసి కాలనీలో పర్యటించిన జిల్లా మలేరియా అధికారి సత్యనారాయణ

పామిడి, మార్చి 29 ప్రభాతవార్త

పట్టణంలోని అంబాభవాని దేవాలయం సమీపంలో ఇద్దరు డెంగ్యూ జ్వరం బారిన పడటంతో అక్కడి పరిసర ప్రాంతాలను బుధవారం జిల్లా మలేరియా అధికారి సత్యనారాయణ పరిశీలిం¬రు. డెంయూ జ్వరం బారిన పడ్డ వారి కుటుంబ సభ్యులను కలు సుకుని బాధితుల ఆరోగ్యంపై ఆరా తీశారు. ఆరోగ్య సేవలను విస్మరిస్తే చర్యలు తప్పవని ఆరోగ్య, ఆశా కార్యకర్తలను హెచ్చరించారు. అనేక మంది తమ తమ గృహాల్లోని తొట్టెలు, డ్రమ్ముల యందు నీటిని నిలువ ఉంచుకోవటం కారణంగా లార్వా అధికంగా ఉన్నట్టు గుర్తించారు. ఎప్పటికప్పుడు తమకు కేటాయించిన ప్రాంతా లను సందర్శిస్తూ రోగాల నివారణపై అవగాహణ కల్పిస్తూ లార్వ నివారణకు చర్యలు తీసు కోవాలని ఆదేశించారు. ప్రతిఇంటిని సందర్శించి నీటిలో అధికమవుతున్న దోమ లార్వాను ప్రజలకు చూపిస్తూ ఇవి పెరిగి దోమలుగా మారుతాయని వీ టి నుండి డెంగ్యూ జ్వరం వస్తుందని, ప్రతిశుక్ర వారం డ్రైడేగా పాటిస్తూ కుండలు, పాత్రలు, తొట్టెల్లోని నీటిని పారబోసి ఆరిన అనంతరం వాటిలో నీటిని నింపుకోవాలని, జ్వరం వచ్చిన వెంటనే నిర్లక్ష్యం చేయకుండా ప్రభుత్వాసుపత్రుల్లో రక్తపరీక్షలు చేయించుకుని వైద్య సేవలను పొందాలని లేనిపక్షంలో ప్రాణాపాయం సంభవిస్తుందని తెలియ జేయా ల్సిన అవసరం ఎంతై నావుందన్నారు. ఈకార్యక్రమంలో ఎడు ్దలపల్లి ఆరోగ్య విస్తరణాధికారి శ్రీధర్, మలేరియా సభ్-యానిట్ అధికారి రామచం ద్రనా యక్, సూపర్‌వైజర్స్ శివ రామిరెడ్డి, ఓబుళమ్మ, ఆరోగ్య, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఓ గృహం ముందు నీటి డ్రమ్మును పరిశీలిస్తున్న జిల్లా మలేరియా అధికారి.

ఆరోగ్య, ఆశా కార్యకర్తలకు సూచన లిస్తున్న జిల్లా మలేరియా అధికారి

రూరల్ మండల ప్రజలందరికి శ్రీరామ నవమి పండుగ శుభాకాంక్షలు
- కట్టకిందపల్లి గ్రామ సర్పంచ్ బోనగిరి శోభ వరప్రసాద్‌రెడ్డి

అనంతపురం రూరల్, మార్చి 29 ప్రభాతవార్త:

అనంతరూరల్‌మండలం, కట్టకిందపల్లిగ్రామంలోనినాయకులకు, అధికారులక ు మిత్రులకు, కుటుంబ సభ్యులకు, పాత్రికేయులకు, సచివాలయ ఉద్యోగుల కు, కార్మికులకు, వలంటర్లీకు అదే విధంగా ప్రజలందరికి శ్రీరామ నవమి పండుగ శుభాకాంక్షలు తెలియజేయడం జరుగుతుందని రూరల్ మండలం కట్టకిందపల్లి గ్రామ సర్పంచ్ బోనగిరి శోభ వరప్రసాద్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ప్రజలు జరుపుకునే అచ్చమైన పండుగ శ్రీరామ నవమి పండుగనేని ఈ పండుగ తెలుగు ప్రజల వాకిలన్నీ శక్షభాయమానంతో కళకళలాడుతూ అచ్చ మైన తెలుగుదనం బందువులు, మిత్రులు, ప్రజల అందరీ జీవితాల్లో సుఖశాంతులతోను, ముఖ్యంగా రైతులకు సకాంలో వర్షాలు పడి పంటలు సమృద్ధిగా పండి ఆనందంగా ఉండాలని వారికి ఆర్థికంగా కలసి రావాలని ఆకాక్షించడం జరుగుతుందన్నారు.

భోనగిరి శోభ వరప్రసాద్‌రెడ్డి

రూరల్ మండల ప్రజలందరికి శ్రీరామ నవమి పండుగ శుభాకాంక్షలు
ఉప్పరపల్లి గ్రామ సర్పంచ్ సావిత్రి శ్రీనివాసులు

అనంతపురం రూరల్, మార్చి 29 ప్రభాతవార్త:

అనంతరూరల్‌మండలం, ఉప్పరపల్లి గ్రామంలోనినాయకులకు, అధికారులకు, మిత్రులకు, కుటుంబ సభ్యులకు, పాత్రికేయులకు, సచివాలయ ఉద్యోగుల కు, కార్మికులకు, వలంటర్లీకు అదే విధంగా ప్రజలందరికి శ్రీరామ నవమి పండుగ శుభాకాంక్షలు తెలియజేయడం జరుగుతుందని రూరల్ మండలం ఉప్పరపల్లి గ్రామ సర్పంచ్ సావిత్రి శ్రీనివాసులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ప్రజలు జరుపుకునే అచ్చమైన పండుగ శ్రీరామ నవమి పండుగనేని ఈ పండుగ తెలుగు ప్రజల వాకిలన్నీ శక్షభాయ మానంతో కళకళలాడుతూ అచ్చమైన తెలుగుదనం బందువులు, మిత్రులు, ప్రజల అందరీ జీవితాల్లో సుఖశాంతులతోను ఆయురా రోగ్యాలతో గడపాలని ఆకాక్షించడం జరుగుతుందన్నారు. లోకకళ్యాణం కోసం భగవంతుడు శ్రీరాముని రూపంలో మానవ జన్మ పొందారని యావత్తు మానవాళికి శ్రీరాముని ఆయన తల్లి దండ్రుల పట్ల, తమ్ముళ్ల పట్ల, భార్య పట్ల చూపించిన గౌవం అభిమానం ప్రస్తుత కుటుంబ వ్యవ స్థకు ఆదర్శనీయమమని అంతే కాకుండా తన రాజ్యం లోని ప్రజల పట్ల తానుచూపిన ప్రేమాభిమా నాలు రాజు అంటే రాముడిలా ఉండాలని కావున శ్రీరాముని ఆశీస్సులు మానవాళికి ఎల్ల వేలాళలా ఒక్కరికి ఒక్కరూ తోడుండాలని కోరుతూ ప్రతి ఒక్కరికి క్షరామ నవమి పండు శుభాకాంక్షలు తెలియజేయడం జరుగుతుందన్నారు.

సావిత్రి శ్రీనివాసులు

రమాదేవి ని చంపిన హంతుకున్ని ఉరితీయాలి
న్యాయంచేయాలని బంద్ చేస్తే అక్రమ అరెస్టుల..సాకేహరి

బుక్కరాయసముద్రం,

మార్చి 29 ప్రభాతవార్త

రమాదేవిని చంపిన హంతుకున్ని ఉరితీయాలని ఎస్సీ,ఎస్టీ జేఏసీ రాష్ట్ర అధ్యక్షలు సాకేహరి, ఇతర దళిత సంఘాల నాయకులు, సామ్రాట్ మదు, చిన్నఆంజనేయులు, పూసల హనుమంతు జైభారత్ పార్టీనాయకులు ప్రభుత్వన్ని డిమాండ్ చేశారు. రమాదేవికి న్యాయం జరగాలని బంద్‌చేస్తే పోలీసులు అక్రమ అరెస్టులు చేశారన్నారు. బుదవారం బుక్కరాయ సముద్రం మండల కేంద్రంలోని బస్టాండ్ నుండి అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లడుతు తెలుగు రాష్ట్రాల్లో ఎస్సీ ల మాన ప్రాణాలకు రక్షణ కల్పించలేదని అత్యంత దారుణం గా హత్యలు చేస్తున్నరని ధ్వజమె త్తారు. రమాదేవి హత్యలో పోలీసుల నిర్లక్ష్యంఅధికంగా కనిపిస్తోందిని వాపో యారు. నిందితుడు బహిరంగంగా హత్యచేసి తిరుగుతున్నకనిపెట్ట లేకపోవడం విడ్డూరమన్నారు. రమాదేవి కుటుంబానికి ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టం పునారావాసమే కాకుండ ముఖ్య మంత్రి 50లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని ప్రభుత్వన్ని డిమాండ్‌చేశారు. హత్యలు జరిగితే చూస్తూ ఊరుకోనేది లేదని హెచ్చరి ంచారు. ఈ కార్యక్రమం లో వారితోపాటు కుళ్ళాయప్ప, నాగేంద్ర, కదిరెప్ప, చంద్ర, వెంకటేష్, రామక్రిష్ణ, రామచంద్ర, శీను, చౌడప్ప, కోమటి, శేషు తదితిరులు పాల్గొన్నారు.

ర్యాలీగ వెల్లుతున్న దళితసంఘాల నాయకులు

బి.యాలేరులో రబీ వేరుశెనగ పంటకోత ప్రయోగాలు

ఆత్మకూరు,

మార్చి 29 ప్రభాతవార్త

మండల పరిధిలోని బి.యాలేరులో రబీలో సాగుచేసిన వేరుశెనగ పంటకోత ప్రయో గాలు వ్యవసా యాధికారుల ఆధ ్వర్యంలో బుధవారం నిర్వహించారు. మండల పరిధిలోని బి.యాలేరు గ్రామంలో గల తిరుమలరెడ్డి, చంద్రప్ప పొలంలో రబీలో సాగుచేసిన వెరుశెనగలో వ్యవసాయ అధికారులు పంటకో త ప్రయోగం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల ఎఈఓ సుజిత మాట్లా డుతూ 5.5 ప్రాంతంలో ఉన్న పంటను తీయగా 9490 గ్రాములు, 6290 గ్రాములు దిగుబడి వచ్చిం ్నారు. ఈ కార్యక్రమంలో పర్యవేక్షణాధికారి తిరుమలదేవి, ఆత్మ చైర్మెన్ నరసింహారెడ్డి, ఎఎస్ఓ మమత, ఉప సర్పంచ్ ఈశ్వరయ్య, వివిఎ రూపేష్, చంద్రశేఖర్‌రెడ్డి, మదన్‌మోహన్, రిలయన్స్ కంపెనీ ప్రతి నిధులు రైతులు, తదితరులు పాల్గోన్నారు.

వేరుశెనగ పంటకోత ప్రయోగం నిర్వహిస్తున్న ఎఈఓ సుజిత

విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలి..ఎంపిపి

బుక్కరాయసముద్రం,

మార్చి 29 ప్రభాతవార్త

పదవ తరగతి పరిక్షల్లో వి ద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాదించాలని ఎంపిపి సునీత అన్నారు. బుదవారం బుక్కరాయసముద్రం మండల కేంద్రం లో కేజీబీవీ పాఠశాలను తని ఖీచేశారు. ఈ సందర్భంగ పాఠశా లలోని మౌలిక సదు పాయాలు మరుగుదొడ్లు, బాత్రూమ్‌లు, వంటగది, తరగతి గదులు, విద్యార్థులకు వడ్డించే భోజనాలను పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో మాట్లడుతు రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి విద్యా అభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నారు. ఈ ఏడాది పదవ తరగతి పరిక్షల్లో విద్యార్థులు మంచి మార్కులు సాదించి మండలాన్ని మెదటి స్థానంలో విలపాలన్నారు. విద్యార్థుల అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారు అమ్మఒడి, జగనన్న విద్యాకానుక, జగనన్న వసతిదీవెన, విదేశీ విద్యాకానుక అనేక పథకాలను ప్రవేశపెట్టి విద్యార్థుల భవిష్యత్‌కు పెద్దపీఠ వేశారన్నారు. విద్యార్థులకు పరీక్ష ల మెటీరి యల్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు కేజీబీవి ప్రిన్స్‌పాల్ నాగవేణి, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితిరులు పాల్గొన్నారు.

విద్యార్థులను ఉద్దేశించి మాట్టాడుతున్న ఎంపిపి సునీత

రూరల్ మండల ప్రజలందరికి శ్రీరామ నవమి శుభాకాంక్షలు - అనంత తహశీల్దార్ శ్రీధరమూర్తి

అనంతపురం రూరల్, మార్చి 29 ప్రభాతవార్త:

అనంతరూరల్‌మండలంలోని నాయకులకు, అధికారులకు,

మిత్రులకు, కుటుంబ సభ్యులకు, పాత్రికేయులకు, రెవిన్యూ సిబ్బందికి, సచివాలయ ఉద్యోగులకు, అదే విధంగా ప్రజలందరికి శ్రీరామ నవమి పండుగ శుభాకాంక్షలు తెలియజేయడం జరుగుతుందని రూరల్ మండలం తహశీల్దార్ శ్రీధరమూర్తి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ప్రజలు జరుపుకునే అచ్చమైన పండుగ శ్రీరామ నవమి పండుగనేని ఈ పండుగ తెలుగు ప్రజల వాకిలన్నీ శక్షభాయమానంతో కళకళలాడు తూ అచ్చమైన తెలుగుదనం బందువులు, మిత్రులు, ప్రజల అందరీ జీవితాల్లో సుఖశాంతుల తోను, ఆనందంతో పాటు ఆయురారోగ్యాలతో గడపాలని ముఖ్యంగా రైతులకు సకాంలో వర్షాలు పడి పంటలు సమృద్ధిగా పండి ఆనందంగా ఉండాలని వారికి ఆర్థికంగా కలసి రావాలని ఆకాక్షించడం జరుగుతుందన్నారు.

తహశీల్దార్ శ్రీధరమూర్తి

మాయవతి కాలనీలో విద్యుత్ సమస్య తలెత్తకుండా చర్యలు
- సర్పంచ్ సుగాలి పద్మావతి ఆదినారాయణ నాయక్

అనంతపురం రూరల్, మార్చి 29 ప్రభాతవార్త:

అనంత రూరల్ మండలం రుద్రంపేట పంచాయితీలోని ప్రజలు ఎవరు విద్యుత్ సమస్యతో ఇబ్బందులు పడకుడదనే ఉద్యశ్యంతో తగు చర్యలు తీసుకుంటున్నమని సర్పంచ్ సుగాలి పద్మావతి ఆదినారాయణ నాయక్ తెలిపారు. రుద్రంపేట పంచాయితీలోని మాయవతి కాలనీలో విద్యుత్ ట్రాన్స్ పార్మర్ లేక ప్రజలు ఇబ్బందులు పడుతుండంతో అక్కడ నూతన విద్యుత్ ట్రాన్స్‌పార్మర్‌ను విద్యుత్‌శాఖ అధికారుల సహకారంతో ఏర్పాటు చేసి వాటికి మరమత్తు పనులు చేయించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్మికులు, విద్యుత్‌శాఖ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

నూతన విద్యుత్ ట్రీన్స్ పార్మర్ వేస్తున్న దృశ్యం.

నిధులు రాని కార్పోరేషన్లు మూసి వేయాలి
- మాయమాటలతో మోసం చేస్తున్నారు.. సాకే హరి

అనంతపురం న్యూటౌన్, మార్చి 29 ప్రభాతవార్త

నిధులు రాని, లేని కార్పోరేషన్లు మూసి వేయాలని లేదంటే ఎస్సీ, ఎస్టీల కోపాగ్నికి గురికాక తప్పదని ఎస్సీ, ఎస్టీ సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు సాకే హరి హెచ్చరించారు. బుధవారం దామోదర సంజీవయ్య భవన్‌లో ఎస్సీ, ఎస్టీ కార్పోరేషన్ల కార్యాలయం ముందు ఉపయోగం లేని కార్యాలయాలు అవసరం లేదని నిరసన తెలిపారు. అనంతరం సాకే హరి మాట్లాడుతూ.. ఎస్సీ, ఎస్టీలను అన్ని రంగాల్లో అభివృద్ధి, చైతన్య పరచాలని కార్పోరేషన్లు నెలకొల్పారు. వీటి పట్ల అవగాహన లేనప్పుడు ఆదిపత్య కులాల వారు ఎస్సీ, ఎస్టీలను బినామీలుగా వాడుకుని కోట్లు రూపాయలు కొల్లగొట్టారని వాపోయారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు రేకుల కుంట రామాంజినేయులు, చెన్నకేశవ, పూలకుంట గోవిందు, కుమార్, రామకృష్ణ, ప్రతాప్ తదితరలు పాల్గొన్నారు.

బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం స్థాపించిందే టీడీపీ - టీడీపీనాయకులు

అనంతపురం అర్బన్,

మార్చి 29 ప్రభాతవార్త

బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించారని టీడీపీ బిసి సెల్ నగర అధ్యక్షులు సిమెంట్ పోలన్న పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ 41వ ఆవిర్భావ దినోత్స వాన్ని పురస్కరించుకుని స్థానిక కార్యాలయంలో జెండా ఎగుర వేశారు. కార్యక్రమంలో టీడీపీ బిసి సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి దళవాయి వెంకటనారాయణ, రాష్ట్ర టిఎన్‌టియుసి అధికార ప్రతినిధి కుంచపు వెంకటేషులు, బిసి సెల్ జిల్లా అధ్యక్షులు ఆవుల కృష్ణయ్య, ప్రధాన కార్యదర్శి పోతుల నరసింహులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎన్నో విజయాలు సాధించి దేశ రాజకీయాల్లో క్రియాశీలక పాత్ర పోషించిందన్నారు. టీడీపీ పవైపోయిందనుకున్న వారంతా కాలగర్భంలో కొట్టుకుపోయారన్నారు. టీడీపీ ద్వారా ఎన్టీఆర్ తెలుగుజాతి కీర్తిని ఇనుమడింపజేశారన్నారు.

ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న దృశ్యం

దేశం భక్తి, ప్రేమ ఉంటే 2వేల నోట్లు రద్దు చేయాలి
- షేక్ గైబువల్లి

అనంతపురం న్యూటౌన్, మార్చి 29 ప్రభాతవార్త

దేశ భక్తి గురించి పదేపదే మాట్లాడే ప్రధానమంత్రి నరేంద్రమోదీ భారతదేశం మీదప్రేమ, భక్తి ఉంటే దేశంలోని రెండు వేల రూపాయల నోట్లను రద్దు చేయాలని ఈవా వ్యవస్థాపక అధ్యక్షులు షేక్ గైబువల్లి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీని పత్రికా ముఖంగా విన్నవించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశంలో కరెన్సీ నోట్ల రద్దు తరువాత ఎన్ని కోట్ల రూపాయల రెండు వేల నోట్లుప్రింట్ చేశారో దేశ ప్రజలకు స్పష్టంగా తెలియజేయాలని ప్రస్తుతం రెండు వేల నోట్లు ఎక ్కడా కనిపించడం లేదన్నారు. ఇవన్నీ బడా బాబుల గుప్పెట్లో ఉన్నాయన్నారు. కావున వెంటనే రద్దు చేయాలని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

సచివాలయాల్లోని ఎఎన్ఎంల సమస్యలను పరిష్కరించాలి

అనంతపురం న్యూటౌన్, మార్చి 29 ప్రభాతవార్త

అనంతపురం జిల్లా ఏపి ఎన్జీఓ సంఘం ఆధ్వర్యంలో జిల్లాలో, మండల కేంద్రాల్లో పని చేస్తున్న సచివాలయ ఏఎన్ఎంలు ఎదురొకంటున్న సమస్యలను జిల్లా పరిషత్ సీఈఓ భాస్కర్‌రెడ్డిని కలిసి విన్నవించారు. ఈ సందర్భంగా వారు తెలియజేస్తూ.. సచివాలయాలలో పని చేస్తున్నటువంటి ఏఎన్ఎంలు ముఖ ఆధారిత హాజరును వారు క్షేత్రస్థాయిలో టీకాల కార్యక్రమానికి వెల్లినప్పుడు వారికి ముఖ ఆధారిత హాజరులో ఆన్ డ్యూటీ సౌకర్యంకల్పించి వారు ఆన్‌డ్యూటీ వేసినప్పుడు అప్రూవ్ చేసే విధంగా సంబంధిత సచివాలయ డిడిఓలకు తగిన ఉత్తర్వులు ఇవ్వాలని కోరారు. ఈ అంశంపై స్పందించిన భాస్కర్‌జెడ్డి కలెక్టర్‌కి విన్నవించి తగు ఉత్తర్వులు జారీ చేస్తామని హామీ ఇచ్చారు.

నారా లోకేష్ రాప్తాడు ప్రజలకు, నిరుద్యోగులకు క్షమాపణ చెప్పి రాప్తాడులో అడుగు పెట్టాలి - రాధాకృష్ణ యాదవ్

రాప్తాడు, మార్చి 29 ప్రభాతవార్త

ఇక్కడి ప్రజలను, నిరుద్యో గులను నట్టేట ముంచి నారా లోకేష్ యుగళం పేరుతో దొంగ యాత్రలు చేయడం చాలా విడ్డూరంగా ఉందని ఎస్కేయూని వర్సిటీ విద్యార్థి విభాగం అధ్యక్షులు రాధాకృష్ణ యాదవ్ మండి పడ్డారు. ఈ సందర్భంగా రాధాకృష్ణ యాదవ్ మాట్లాడుతూ.. రాప్తాడులో నారా లోకేష్ అడుగు పెట్టే ముందు ఇక్కడి ప్రజలకు, నిరుద్యోగులకు క్షమాపణలు చెప్పి రావాలని లోకేష్ ఐటి శాఖ మంత్రిగా ఉన్నప్పుడు రాప్తాడులో జాకీ పరిశ్రమ వచ్చి ఉంటే కొన్ని వేల మందికి జీవనోపాధితో వారి జీవితాలు వెలుగు నిండేవి అని పేర్కొన్నారు. నియోజకవర్గం ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి అభివృద్ధి వైపే రైతుల

04ATP29_04ATP29.qxd 29-03-2023 PM 11:41 Page 1

సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రజల వద్దకే పరిపాలన

- అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి జగన్‌దే..
- అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి

అనంతపురంసిటీ, మార్చి 29 ప్రభాతవార్త

సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రజల వద్దకే పరిపాలన అందిస్తున్న ఘనత ము ఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి మాత్రమే దక్కుతుందని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. నగరంలోని విద్యుత్ కళాభారతి ఫంక్షన్ హాల్‌లో బుధవారం వైఎస్ఆర్ ఆసరా వారోత్స వాలను నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన అర్బన్ ఎమ్మె ల్యే అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ.. దేశ చరిత్రలోనే తొలిసారి గా మహిళలకు గుర్తింపును అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మో హన్‌రెడ్డికి దక్కుతోందన్నారు. మహిళలను ఆర్థికంగా, సామాజికంగా రాజకీ యంగా గుర్తింపును కల్పించే దిశగా ముఖ్యమంత్రి పరిపాలనను కొనసాగి స్తున్నారన్నారు. డ్వాక్రా మహిళలను ఆదుకోవాలన్న లక్ష్యంతో వైఎస్ఆర్ ఆస రా ద్వారా నాలుగు విడతల్లో వారి రుణాలను నేరుగా వారి అకౌంట్ల లో జమా చేస్తున్నారన్నారు. గత పాలకులు డ్వాక్రా రుణాల పేరిట మోసం చేస్తే నేడు వారికి ఆసరా ద్వారా అండగా నిలుస్తున్నారన్నారు. అంతేకాకుండా దేశంలో ఎక్కడా లేని విధంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి దక్కుతోం దన్నారు. పార్టీలు, కులాలు, మతాలు చూడకుండా అర్హులం దరికీ అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు అందిస్తూ ప్రజా మన్ననలు చూరగొం టున్నారన్నారు. ప్రజలకు మేలు చేస్తుంటే ఓర్వలేని ప్రతిపక్షాలు కుట్రలు చేస్తున్నాయని, మీ ప్రభుత్వాన్ని కాపాడు కోవాల్సి న బాధ్యత మీదేన ని మహి ళలకు సూచించారు. ఈ సంద ర్భంగా మెగా చెక్కును ఆవిష్క రించి ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో నగర మేయర్ వసీం, డిప్యూటీ మేయర్లు కొగటం విజయ భాస్కర్‌రె డ్డి, వాసంతి సాహిత్య, మార్కెట్‌యార్డు వైస్ చైర్మన్ ఓబిరెడ్డి, మెప్మా పీడీ విజయలక్ష్మితోపాటు పలువురు కార్పొరేటర్లు, వైసీపీనేతలు పాల్గొన్నారు.

మెగా చెక్కును అందిస్తున్న ఎమ్మెల్యే అనంత

అనంతపురం నగరంలో ఘనంగా టీడీపీ 41వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

-ఆర్ట్స్ కళాశాల ఎదురుగా ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి ఘన నివాళులు

అనంతపురం అర్బన్, మార్చి 29 ప్రభాతవార్త

అనంతపురం నగరంలో స్థానిక ఆర్ట్స్ కళాశాల ఎదురుగా ఎన్టీఆర్ విగ్రహం వద్ద తెలుగుదేశం పార్టీ 41వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అనంతపురం అర్బన్ మాజీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్‌చౌదరి విచ్చేసి ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రభాకర్ చౌదరి మాట్లాడుతూ.. ఆం ధ్రుల ఆత్మగౌరవం నినాదంతో 1982 మార్చి 29న టిడిపి ఆవిర్భ వించింది అన్నారు. పేదలే దేవుళ్లు సమాజమే దేవాలయం, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతే ధ్యేయంగా తెలుగుదేశం పార్టీ కేవలం 9 నెలల్లోనే ప్రజల అభిమానంతో అధికారంలోకి వచ్చిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నగర అధ్యక్షులు మారుతి కుమా ర్‌గౌడ్, రాష్ట్ర కార్యదర్శిలు తలారి ఆదినారాయణ, దేవళ్ల మురళీ, జిల్లా ఉపాధ్యక్షులు డిష్ నాగరాజు, తెలుగు మహిళ రాష్ట్రప్రధాన కార్యదర్శి టి.స్వ ప్న, నగర మహిళా అధ్యక్షురాలు విజయశ్రీరెడ్డి, అధికార ప్రతినిధి సంఘ తేజశ్విని, టౌన్ బ్యాంకు అధ్యక్షులు జెఎల్ మురళీ, నగర డిప్యూటీ మేయర్ సాకే గంపన్న, జిల్లా టిడిపి అధికార ప్రతినిధులు సరిపూటి రమణ స్వామి యాదవ్, డాక్టర్ సెల్ రాష్ట్ర కార్యదర్శి పిఎం లక్ష్మిప్రసాద్, వాణిజ్య విభాగం కార్యదర్శి కూచి హరి, మైనార్టీ నాయకుడు జెయం బాషా, పూల బాషా, సున్నం శ్రీనివాసులు, తెలుగు మహిళలు శివబాల, కాంతదేవి, వసుందర, హసీనాబేగం, కృష్ణవేణి, మాజీ కార్పొరేటర్లు, స్థానిక టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఎన్టీఆర్ విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న టిడిపి నేతల దృశ్యాలు

అన్ని వర్గాలకు ధైర్యం చెబుతూ..

- మేము వస్తాంటూ భరోసా కల్పిస్తూ.- పాదయాత్రలో ప్రజలకు అభివాదం చేస్తూ
- అశేష జనవాహిని నడుమ లోకేష్ పాదయాత్ర

సోమందేపల్లి, మార్చి 29 ప్రభాతవార్త

టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర బుధవారం సోమందేపల్లి మండల కేంద్రంలో జన సందోహం నడుమ కొనసాగింది. అడుగడుగునా లోకేష్‌కు సమస్యలు చెప్పుకునేందుకు అన్ని వర్గాల వారు వచ్చారు. తమ సమస్యలు చెప్పుకు ని ఆవేదన చెందారు. అంతకు మునుపు ఉదయం నల్లగొండ్రాయని పల్లి విడిది కేంద్రం వద్ద ఉదయం 7 గంటల నుంచే లోకేష్‌తో సెల్ఫీల కోసం వందలాది మంది ఎగ బడ్డారు. అనంతరం పాదయాత్ర ప్రారంభిస్తూ ఎస్సీ కాలనీ వద్ద మహిళలకు అండగా ఉంటామంటూ భరోసా ఇచ్చారు. అనం తరం వినాయక్‌నగర్‌లో చేనేత కార్మికుని ఇంటికి వెళ్లి మగ్గాలను పరిశీలించారు.

వాల్మీకి సర్కిల్‌లో వాల్మీకి విగ్రహానికి పూలమాలలు సమర్పించారు. ఎన్టీఆర్ విగ్రహం వద్ద హాజరైన జన సందోహానికి అభివాదం తెలుపుతూ ముందుకు కొనసాగారు. కొత్తపల్లి క్రాస్, వైఎస్ఆర్ సర్కిల్ గుం డా కొనసాగుతూ.. టీడీపీ నాయకుడు మునిమడుగు వెంకటరాముడు ఇంటి వద్ద గజ మాలతో లోకేష్‌ను సత్కరించారు. ఈ సందర్భంగా లోకేష్ మాటా డుతూ.. రైతులు, చేనేతలు చేనేత వ్యవస్థను వైసీపీ ప్రభుత్వం నిర్వీ ర్యం చేసిందన్నారు. టిడిపి పథకాలను ఆపేసి రాక్షస ఆనందం పొందు తోందని విమర్శిం చారు. అధికారంలోకి రాగానే వాటన్నింటిని పునరు ద్ధరిస్తా మని హామీ ఇచ్చారు. అన్ని వర్గాల ను ఆదుకు ంటామన్నారు. అనంతరం పాదయాత్ర పెనుకొండ మండ లంలోని మిషన్ తాండా వద్దకు తరలి వెళ్లారు. కార్యక్రమంలో వేలాది మంది ప్రజలు లోకేష్ వెంట స్వచ్ఛందంగా పాదయాత్రలో పాల్గొని టిడిపికి జైజైలు పలుకుతూ.. చంద్రబాబు జిందాబాద్.. లోకేష్ నాయకత్వం వర్ధిల్లాలి అంటూ పిలుపు నిచ్చారు. లోకేష్ రాక సందర్భంగా సోమందేపల్లి మండలం పసుపు మ యమైంది. ఎక్కడ చూసినా ప్లెక్సీలు, పెద్ద ఎత్తున బాణా సంచాలు పేలు ఓచతూ అడుగడుగునా అభిమానులు ఆయనకు స్వాగతం పలకడం, ప్రజలు పెద్ద ఎత్తున స్వచ్ఛందంగా తరలి రావడం విశేషం.

టిడిపి వీరాభిమాని భానుకీర్తిని సన్మానిస్తున్న దృశ్యం

ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న నారా లోకేష్, బికె.పార్థసారథిలు

వైఎస్ఆర్ ఆసరా సంబరాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

తాడిపత్రిఅర్బన్, మార్చి 29 ప్రభాతవార్త

పట్టణ సమీపంలోని ఎఎన్ఆర్ ఫంక్షన్‌హాల్‌లో బుధవారం తాడిపత్రి పట్టణం, తాడిపత్రిరూరల్ మండలాలకు సంబంధించి ఏర్పాటు చేసిన వైఎస్ఆర్ ఆసరా సంబరాల్లో ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ముందుగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం డ్వాక్రా సంఘాల మహిళలకు వైఎస్ఆర్ ఆసరా పథకానికి సంబంధించిన మెగా చెక్కును ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి వారికి అందచేశారు. ఈ కార్య క్రమంలో తహశీల్దార్ మునివేలు, మున్సిపల్ కమీషనర్ జబ్బార్‌మియా, ఎంఇఒ నాగరాజు, ఎంపిడిఒ రంగారావు, జెడ్‌పిటిసి రమణమ్మ, ఎంపిటిసిలు, కౌన్సిలర్లు, డ్వా క్రా సంఘాల మహిళలు, వైసిపి నాయకులు, కార్య కర్తలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

రక్తదాన ఉద్యమంలో భాగస్వాములవుదాం

- ఆదిమూలపు సురేష్ - వినతిపత్రం అందజేసిన సలీమ్ మాలిక్

అనంతపురం, మార్చి 29 ప్రభాతవార్త బ్యూరో

వైఎస్ఆర్ పార్టీ కేంద్ర కార్యాలయంలో మున్సిపల్ శాఖ మంత్రులు ఆదిమూలపు సురేష్‌కు మానవత కో కన్వీనర్ సలీమ్ మాలిక్ బుధవారం వినతిపత్రం అందజేశారు. మంత్రి సురేష్ స్పందిస్తూ ఆరోగ్యకరమైన రక్తం తీవ్రమైన సమస్య-సులువైన పరిష్కారము తరచూ స్వచ్ఛంద రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేయడమే, రక్తదాన ఉద్యమంలో కీలక పాత్ర పోషిస్తున్న కళాశాల విద్యార్థులకు పరీక్షలు, వేసవి సెలవులు కారణంగా, ఏప్రిల్, మే నెలలో బ్లడ్ బ్యాంకుల్లో రక్తం నిల్వలకొరత ఏర్పడుతుంది. అప్పుడు ఆసుపత్రులకు ఆశ్రయించే రోగులు వారి బందువులు ఇబ్బంది పడకుండా రాష్ట్రంలోని ప్రతి మున్సిపాలిటీ ఈ రెండు నెలల్లో స్థానిక ప్రజా ప్రతినిధుల సహకారంతో ప్రజలు, అధికారులు, స్వచ్ఛందం సంస్థల భాగస్వామ్యంతో ప్రతి నగర పాలక, పురపాలక, నగర పంచాయితీలు తప్పనిసరిగా రెండు స్వచ్ఛంద రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేసే విధంగా మున్సిపల్ శాఖ అధికార యంత్రాంగాన్ని మంత్రి తగు దశా దిశా నిర్దేశం చారు. ప్రతి ప్రభుత్వ, రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాం కుల్లో మ్యూ చువల్ (బదులు) అడగకుండా 24/7 అందరికీ అందు బాటులో రక్త నిల్వలు ఉండే విధంగా తమ భాగస్వామ్యం ఉం టుందని ఆయన మాన వతా సంస్థ ప్రతినిధు లతో వ్యక్తం చేశారు. మా నవతా సంస్థ ఇచ్చిన విన తిని వెంటనే అమలు చేసే విధంగా అధికారులకు సూచించినందుకు మాన వతా సంస్థ కో కన్వీనర్ సలీమ్ మాలి క్ మున్సి పల్ శాఖ మంత్రి ఆది మూలపు సురేష్‌కు కృతజ్ఞ తలు తెలియజేశారు.

మంత్రి ఆదిమూలపు సురేష్‌కు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

ప్రతిఇంటికి సంక్షేమ ఫలాలు ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి

బుక్కరాయసముద్రం మార్చి 29 ప్రభాతవార్త

ప్రతి ఇంటికి సంక్షేమ ఫలాలు ప్రజా సంక్షేమమే లక్ష్యంగా సాగుతున్న జగనన్న ప్రభుత్వాన్ని ప్రజల ఆశీర్వాదించాలని ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మా వతి అన్నారు.బుధవారం బుక్కరాయసముద్రం పంచాయితీ పరిధిలోని రామిరెడ్డి కాలని ఎల్‌బినగర్ నందు గడప గడపకు మన ప్రభుత్వం కార్యాక మాన్ని చేపట్టారు.ఈ సందర్భంగ కాలనిల్లో ప్రతి ఇంటికి తిరుగుతు వైస్సా ర్సీ పీ పాలనలో చేకూరిన లబ్ధిని గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారు మాట్లడుతు అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందజేయాలని ఉద్దేశ్యంతో స్థానికంగానే సచివాలయం,వాలంటీర్ల వ్యవస్థను ఏర్పాటుచేసి ఇంటిదగ్గరకే ప్రభుత్వ పథకాలు అందిస్తున్నామన్నారు.రైతులకు మెరుగైయిన సేవలు అందించుటకు రైతుభరోసా కేంద్రలను ఏర్పాటుచేశా మన్నారు. వాటితోపాటు ముఖ్యమంత్రి వైయస్‌జగన్‌మోహన్‌రెడ్డి ప్రజా ఆరోగ్యానికి అధిక ప్రాధాన్యత కల్పించారు.ఈ కార్యక్రమంలో వారితోపాటు వైసిపి మండల ఇన్‌చార్జి ఆలూరి రమ ణారెడ్డి,ఎంపిపి సునీత, జడ్పి టీసీ నీలం భాస్కర్,సర్ప ంచ పార్వతి, తహశీల్దార్ మోహన్ కుమార్, ఎంపిడిఒ తేజోత్స, ఎఒ శ్యామ్ సుందర్‌రెడ్డి, హౌ సింగ్ ఎఇ రాజశేఖర్‌రెడ్డి, ఎంపి టీసి బుల్లే సుజాత, బుల్లే రాజ, కాలవ వెంకటలక్ష్మి, ముత్యాల శీనా, పూల నారాయణ స్వామి, పురుషోత్తం,బుల్లే నారాయణస్వామి, పిలు రామ్‌గోపాల్, లక్ష్మినారాయణ, శ్రీనివాసురెడ్డి. శేషానందరెడ్డి, లచ్చి, కాలవ నారాయణ స్వామి, వైస్ ఎంపి మనేరికొండమ్మ, సూర్యనారాయణ, చెదుళ్ల కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలుగురించి అడిగితెలుసుకుంటున్న ఎమ్మెల్యే పద్మావతి

ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకోండి - జెఎన్‌టియు విసి రంగ జనార్ధన్

అనంతపురం సిటీ, మార్చి 29 ప్రభాతవార్త

విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని వాటిని అధిగమించే దిశగా కృషి చేయాలని జెఎన్‌టియు విసి రంగ జనార్ధన్ సూచించారు. జెఎన్‌ట యుఏ ఇంజినీరింగ్ కళాశాల అన్యూవల్‌డే సెలబ్రేషన్స్‌కు విసి రంగ జనార్ధన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. జెఎన్‌టియు కళాశాల ప్రిన్సిపాల్ సుజాత అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో విసి రంగ జనార్ధన్ మాట్లాడుతూ.. జెఎన్‌టియు కళాశాల ఎంతో చరిత్ర కలిగి ఉందని ఇక్కడ అభ్యసించిన ఎందరో ఉన్నత స్థాయికి చేరారన్నారు. వారిని స్ఫూర్తిగా తీసుకుని విద్యా ర్థులు ఉన్నత లక్ష్యా లను అధిగమించాలని ఆకాంక్షించారు. రిజిస్ట్రార్ శశిధర్ మాట్లాడుతూ.. భారతదేశం లోని యువత దేశ అభివృద్ధి కోసం పాటు పడాలని సూచించారు. జీవిత లక్ష్యాలను నిర్దేశించుకుని వాటిని అధిగమించాలని ఆకాం క్షించారు. ఈసందర్భంగా నిర్వహించిన క్రీడా పోటీల్లో విజేత లుగానిలిచిన వారికి బహుమతులను ప్రధానం చేశారు.

విజేతలకు బహుమతులు అందిస్తున్న జెఎన్‌టియు విసి రంగ జనార్ధన్

జిల్లా కేంద్రంలో అంబేద్కర్ భవన కొరకు స్థలసేకరణ చేయండి

- సంయుక్త కలెక్టర్ టి.ఎస్.చేతన్

శ్రీసత్యసాయిజిల్లా, మార్చి 29, ప్రభాతవార్త ప్రతినిధి:

జిల్లా కేంద్రమైన పుట్టపర్తిలో అంబేద్కర్ భవన నిర్మాణం కొరకు అవసరమైన స్థలాన్ని సేకరించానలి సంబంధిత అధికారులను జిల్లా సం యుక్త కలెక్టర్ టి.ఎస్.చేతన్ ఆదేశించారు. బుధవారం పుట్టపర్తి కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో జిల్లా స్థాయి విజిలెన్స్, మానిట రింగ్ కమిటీ సమావేశం నిర్వహించగా, ఇందులో సంయుక్త కలెక్టర్‌తో పాటు ఎమ్మెల్సీ మహమ్మద్ ఇక్బాల్, మడకశిర ఎమ్మెల్యే తిప్పేస్వామి, పెనుకొండ సబ్ కలెక్టర్ కార్తీక్, డిఆర్ఓ కొండయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంయుక్త కలెక్టర్ మాట్లాడుతూ, అంబేద్కర్ భవన నిర్మాణం కొరకు ఒకటి నుండి రెండు కరాల స్థలం ఇవ్వడానికి ప్రయత్నిస్తామన్నారు. జిల్లాలోని ప్రతి గ్రామంలోనూ స్మశాన వాటికల కోసం అవసరమైన భూమిని గుర్తించాలన్నారు. ప్రతి నెలా ఆయా మండలాల పరిదిలో ఒక గ్రామంలో విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సమావేశం నిర్వహించాలన్నారు. సమావేశం దృష్టికి వచ్చే ఎస్సి, ఎస్టి సమస్యల పరిష్కారానికి అవసరమైనచర్యలు తీసుకోవాలని, ఎస్స్, ఎస్టి ఆట్రాసిటీ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని ఆదేశించారు. ఎమ్మెల్సీ మహమ్మద్ ఇక్బాల్ మాట్లాడుతూ, జిల్లా లో ఎస్సి, ఎస్టిలు ఎదుర్కొంటున్న సమస్యలను త్వరితగతిన పరిష్కరి ంచాలని, అట్రాసిటి చట్టాలని పకడ్బందీగా అమలు చేయాలని సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. మడకశిర ఎమ్మెల్యే తిప్పేస్వామి మాట్లాడుతూ, శ్రీసత్యసాయి జిల్లా కేంద్రంలో అబేంద్కర్ బవనం నిర్మించేందుకు 25 సెంట్ల భూమి చాలదని, ఒక ఎరం నుండి ఒటిన్నర ఎకరం వరకు భూమి కేటాయి ంచాలన్నారు. మడకవిర నియోజకవర్గంలోని చాలా గ్రామాల్లో స్మశాన వాటికల కొరకు భూమి లేదని, అవసరమైన భూమిని కేటాయిం చాలన్నారు. ఎన్ని గ్రామాల్లో స్మశాన వాటికలు ఉన్నాయి? ఎన్నిగ్రామాల్లో లేవు అన్న విషయాన్ని గుర్తించాలన్నారు. మండల స్థాయిల్లో జరిగే ఎస్సి, ఎస్టి మానిటరింగ్ కమిటీ సమావేశాలకు మండల అధికారులు రావడం లేదని, వారు వచ్చేలా చూడాలన్నారు. అమరాపురం మండలంలో అసలైన వారికి పొజిషన్ సర్టిఫికెట్ ఇచ్చి ఇల్లు కేటాయించారని, అయితే ఆ స్థలంలో వర్షం వల్ల నీరు చేరడంతో ఎస్సి లబ్ధిదారు లంతా కమ్యునిటీ హాళ్ళలో తలదాచు కుంటున్నారని వారికి మరొక చోట స్థలాన్ని కేటాయించాలన్నారు. విజిలెన్స్ మరియు మానిటరింగ్ కమిటీ సభ్యులు మాట్లాడుతూ, జిల్లాలో స్మశాన వాటికలు లేని గ్రామాల్లో స్మశాన వాటికలు ఏర్పాటు చేయాలని కోరారు. ఎస్సి, ఎస్టిలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురాగా, వాటి పరిష్కారానికి కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో సోషల్ వెల్ఫేర్ డిడి శివరంగ ప్రసాద్, ఆర్‌డిఓలు భాగ్యరేఖ, తిప్పేనాయక్, రాఘవేంద్ర, సిపిఓ విజయ్‌కుమార్, ఎస్‌డిపిఓలు యశ్వంత్, భవ్యకిషోర్, ఎస్‌బి డిఎస్‌పి ఉమామహేశ్వర్ రెడ్డి, డిఆర్‌డిఎ పిడి నరసయ్య, అగ్రికల్చర్ ఎడి విద్యావతి, డిటి డబ్ల్యూఇ మోహనరాము, డిఇఎస్ఓ విజయ, కలెక్టరేట్ సూపరింటెండెంట్ అనుపమ, ఎస్సి, ఎస్టి కమిటీ మెంబర్లు నరసింహ మూర్తి, శ్రీనివాసులు, గంగుల య్య, సురేష్, డిసిఆర్‌బి ఎస్ఐ హరూన్ బాషా తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సంయుక్త కలెక్టర్ టి.ఎస్.చేతన్

హాజరైన సంబంధిత శాఖల అధికారులు, కమిటీ మెంబర్లు

కేంద్ర మంత్రిని కలిసిన జిల్లా ఎంపి

అనంతపురం, మార్చి 29 ప్రభాతవార్త బ్యూరో

కేంద్ర రోడ్లు, రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీని అనంతపురం పార్లమె ంట్ సభ్యుడు పిడి రంగయ్య బుధవారం ఢిల్లీలో మర్యాద పూర్వక ంగా కలిశారు. ఏపిలో రహదారుల ఏర్పాటు తదితర అంశాలపై చర్చించారు. పెండింగ్ పనులకు సంబంధించి ఆయన గడ్కరీకి వినతిపత్రం అందజేశారు. కాగా కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందిచినట్లు ఎంపి రంగయ్య తెలిపారు.

కేంద్ర మంత్రికి వివరిస్తున్న ఎంపి తలారి రంగయ్య

ఏపిలో ఓటర్లు నిగూఢంగా ఉన్నారు

(మొదటి పేజీ తరువాయి) కర్ణాటకలో తుంగ భద్ర జలాశయం ఎగువ భాగంలో భద్రా నదిపై అప్పర్‌భద్ర ప్రాజెక్టును నిర్మిస్తే రాయలసీమ ప్రాంతానికి ముఖ్యంగా అనంతపురం, కర్నూలు జిల్లాల రైతాంగానికి పెద్ద నష్టం వాటిల్లుతుంద న్నారు. ఇప్పటికే తుంగభద్ర జలాశయంలో సరీగా నీళ్లు లేనప్పుడు హెచ్ఎల్‌సి, ఎల్ఎల్‌సి, కెసి కెనాల్ ఆయకట్టు రైతులు ఇబ్బందులు పడుతు న్నారని జెసి గుర్తు చేశారు. ఈ నేపథ్యంలో రాబోయే రోజుల్లో అప్పర్ భద్ర ప్రాజెక్టుపై రాజకీయాలకు అతీతంగా పోరాటాలు చేస్తానని, ఈ ఆందోళన ఏ విధంగా ఉండాలన్నది రాబోయే కాలంలో నిర్ణయిస్తానన్నారు. అప్పర్ భద్రపై పోరాటానికి సంబంధించి ఆందోళన కార్యక్రమాలు చేస్తే తాము కూడా మద్దతు ఇస్తామని వేములపాడు మాజీ సర్పంచు వికె.ప్రదీప్‌కుమార్ కూడా మాజీ ఎంపి జేసికి హామీ ఇచ్చారు. కాగా చాలా రోజులుగా రాజకీయాలకు దూరంగా ఉంటే మీడియా ముందుకు రాని జేసి దివాకర్‌రెడ్డి తాజా రాజకీయాలపై మాట్లాడటం చర్చనీయాంశంగా మారింది.

వ్యాపారస్తులకు తెలుగుదేశం అండ..

(మొదటి పేజీ తరువాయి) ఏ ముఖ్యమంత్రి రాష్ట్ర ఇమేజ్‌ని దెబ్బతియ్యలేదన్నారు. జగన్ పాలనలో వ్యాపారస్తులను వేదించారు. చెత్తప న్ను, బోర్డు పన్ను, బాత్‌రూం పన్ను, ఏఎల్‌డి, ఏసిడి పేరుతో విద్యుత్ చార్జీ ల బాదుడు ఇలా వ్యాపారస్తులపై పన్ను విపరీతంగా పెరిగిపోయాయ న్నా రు. ప్రాపర్టీ ట్యాక్సులు అడ్డగోలుగా పెంచి వ్యాపారస్తులపై పెనుభారం మోపారన్నారు. జే ట్యాక్స్ కట్టలేక వ్యాపారాలు మూసుకున్న వారు ఎంతో మంది ఉన్నారన్నారు. జగన్‌పాలనలో జే ట్యాక్స్ కట్టని వాల్లని అక్రమ కేసు లు పెట్టి వేధిస్తుందని వ్యాపారస్తుల ఇళ్లల్లో గంగాజయి పెట్టి అరెస్టు చేసి ఇబ్బందులకు గురి చేస్తున్న వైసీపీ ప్రభుత్వం అన్నారు. జగన్‌పాలనలో ఇసుక, సిమెంట్ ధరలు ఆకాశాన్ని అంటాయన్నారు. దీంతో నిర్మాణ రంగం పూర్తిగా దెబ్బతిందన్నారు. ఒక్క అక్రమ ఇసుక రవాణా ద్వారానే జగన్‌కి రోజుకి 3 కోట్లు అక్రమ సంపాదన వస్తోందని లోకేష్ ఆరోపించారు. టిడిపి ప్రభుత్వం వచ్చిన వెంటనే ఇసుక తక్కువ ధరకు అందిస్తామని వ్యాపారస్తుల కు ఆయన హామీ ఇచ్చారు.

తెలుగువారి ఆత్మగౌరవాన్ని విశ్వవ్యాప్తం చేసింది ఎన్టీఆర్

అనంతపురం, మార్చి 29 ప్రభాతవార్త బ్యూరో

తెలుగు వారి ఆత్మగౌరవాన్ని విశ్వవ్యాప్తం చేసింది ఎన్టీఆర్ అని మాజీ మంత్రి పరిటాల సునీత పేర్కొన్నారు. బుధవారం టిడిపి 41వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆమె నారా లోకేష్ యువగళం పాద యాత్ర క్యాంప్ సైట్‌లో, బాబుతో కలిసి జెండా వందనం చేసి, పార్టీని స్తాపించిన ఆ మహానీయుడు కీర్తి శేషులు నందమూరి తారక రామారావుని స్మరించుకున్నారు.

నివాళులు అర్పిస్తున్న మాజీ మంత్రి పరిటాల సునీత

ఘనంగా టీడీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

శింగనమల, మార్చి 29 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ 41వ ఆవిర్భాశ దినోత్స వ వేడుకలు ఘనంగా నిర్వహిం చారు. బుధవారం మండల కేంద్రంలోని రామస్వామి దేవాలయం వద్ద శింగనమల టిడిపి నేతలు తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించి 41 సంవత్సరాలు అవుతున్న సందర్భంగా ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు సమర్పించి నివాళులు అర్పించారు. అనంతరం టీడీపీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ గ్రామ కమిటీ అధ్యక్షులు బండి వెంకట నారాయణ, సి.వెంకటేష్, పెద్ద నాగముని, ఎం.ఆదినారాయణ, రాజాబాబు, సీఎం మునీంద్ర, జడేజా, నల్లప్ప, శంకర్, నారాయణ, బివిన్.రాజు, బెస్త శంకర్, మహేష్, రఘురామ్, ముంతా అంజి, విజయ్, బోయ నరేష్, బెస్త కృష్ణమూర్తి, బి.నారాయణ, నల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

బడుగు బలహీన వర్గాల వారి కోసం స్థాపించినదే టిడపి

- మాజీ ఎంపిపి ముంటిమడుగు శ్రీనివాసరెడ్డి

గార్లదిన్నె, మార్చి 29 ప్రభాతవార్త

గార్లదిన్నె మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ 41వ ఆవిర్భావ దినోత్స వ వేడుకలను నియోజకవర్గ ద్వితీయ శ్రేణి నాయకులు ముంటిమడుగు కేశవరెడ్డి ఆధ్వర్యంలో మాజీ ఎంపిపి ముంటిమడుగు శ్రీనివాసరెడ్డి అధ్యక్ష తన ఘనంగా నిర్వహించారు. పేద, బడుగు, బలహీన వర్గాలకు రాజకీయ చైతన్యం కలిగించి, పెత్తందార్లు వ్యవస్థ నిర్మూలించి, ఆంధ్రులు ఆత్మగౌరవం ప్రపంచ నలుమూలలకు తెలియజేసిన విశ్వవిఖ్యాత నట సార్వభౌముడు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావుని స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసిలు, మాజీ ఎంపిపిలు, మండల కన్వీనర్, మాజీ మండల కన్వీనర్లు, మండల తెలుగు యువత, టిఎన్‌టియుసి పార్లమె ంట్ అధ్యక్షులు, ఐటిడిపి యూనిట్ ఇన్‌చార్జ్‌లు, ఎస్సీ సెల్ అధ్యక్షులు, బిసి సెల్ అధ్యక్షులు, తెలుగుదేశం పార్టీ అనుబంధ సంస్థలు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గనారు.

జగనన్న వెంటే అందరం ఉందాం..

(మొదటి పేజీ తరువాయి) జగన్ ఆకాంక్ష అని జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పాదయాత్రలో ఇచ్చిన హామీ మేరకు అక్క చెల్లెమ్మలకు డ్వాక్రా రుణ మాఫీని చేశారని ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి కరోనాలో సైతం నియోజకవర్గ అభి వృద్ధికి ఎంతగానో కృషి చేశారని, మరోసారి రాష్ట్రముఖ్యమంత్రిగా జగన్‌మో హన్‌రెడ్డిని, శింగనమల ఎమ్మెల్యేగా జొన్నలగడ్డ పద్మావతిని గెలిపించుకుం దామని తెలిపారు.

చంద్రబాబు పాలనలో ఇన్ని పథకాలు వచ్చా